మంగళవారం 17, సెప్టెంబర్ 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు



అభివృద్ధికి..
మాదీ భరోసా

7



తెలుగు రాష్ట్రాలకు రెండు

## వందేభారత్‌లు

'దేశాభివృద్ధి కోసం ఎలాంటి అవకాశాన్నీ వదల్లేదు. ఈ వంద రోజుల్లో రూ.15 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు మొదలుపెట్టాం. గ్రామ, పట్టణ ప్రజాజీవనాన్ని మెరుగుపర్చడంపైనే ప్రధానంగా దృష్టి సారిస్తున్నాం' అన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. దుర్గ్-విశాఖపట్నం వందేభారత్ రైలును సోమవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఇప్పటికే విశాఖపట్నం- సికింద్రాబాద్, భువనేశ్వర్- విశాఖపట్నం, సికింద్రాబాద్- విశాఖ మధ్య వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఇది విశాఖపట్నం నుంచి ప్రయాణించే నాలుగోది. రాయ్‌పూర్ -విజయనగరం మార్గంలో ఇది మొదటిది. నాగ్పుర- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌నూ మోదీ ప్రారంభించారు.

13




# ఇక గ్రీన్‌ఎనర్జీ విప్లవం!

2030నాటికి 72.60 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి ఆంధ్రప్రదేశ్ కట్టుబడి ఉంది. అదే ఏడాదికి మన దేశం 500 గిగావాట్ల పునరుత్పాదక విద్యుదుత్పత్తి సాధిస్తుంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడంవల్ల ఉద్యోగ, ఉపాధి కల్పన, తక్కువ ధరకే విద్యుత్ అందుబాటులోకి రావడం, పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలుస్తుంది. సౌర, పవన, పంప్డ్ స్టోరేజ్ అండ్ గ్రీన్ హైడ్రోజన్‌లో రాష్ట్రం విస్తారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్‌తో పాటు పన్ను మినహాయింపులు, రాయితీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సులభమైన నిబంధనలతో ఏపీ పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంది. ఈ అనుకూల వాతావరణాన్ని ప్రపంచస్థాయి పెట్టుబడిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నా'



2

- త్వరలో ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024
- 2030నాటికి 72.6 జిడబ్ల్యు పునరుత్పాదక ఉత్పత్తి లక్ష్యం
- గ్రీన్ ఎనర్జీ గేమ్ ఛేంజర్ కాబోతోంది..
- ఆ విప్లవానికి భారతదేశం నాయకత్వం వహించాలి
- ఏపీలో క్లీన్ ఎనర్జీ గ్లోబల్ వర్సిటీ ఏర్పాటుకు యోచన
- రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్‌లో సీఎం చంద్రబాబు
- రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలతో ముఖ్యమంత్రి ప్రజెంటేషన్
- మూడు రోజుల సమ్మిట్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

పొలిటికల్
పెన్‌కౌంటర్



నిర్మాణాత్మక విమర్శలు చేతగాని ఎమ్మెల్యే జగన్.. ప్రభుత్వ విధానాలపై బురద జల్లుతూనే ఉన్నాడు. విద్యా వ్యవస్థను సంపూర్ణంగా భ్రష్టుపట్టించిన జగన్.. ఇప్పుడు ఎన్డీయే తీసుకుంటున్న విధానాలను విమర్శించడమే పనిగా పెట్టుకున్నట్టు కనిపిస్తోంది. ప్రామాణికమైన విద్యను పేదలకు దూరం చేస్తున్నారంటూ అర్థరహిత విమర్శలు చేయడం జగన్‌కు పరిపాటిగా మారుతోంది.

రెడ్డో'ఫ్లీ..మొదలెట్టెను
జగనురెడ్డి అదే కథ!
జనంపడీ నవ్వుతుంద్రు
వినలేకా.. బుర్ర'కథ!!

చెప్పిందే చెప్పి చెప్పి
మళ్లీ మళ్లీ తిప్పిచెప్పి..!
ఫ్యానునేత తెస్తున్నడు
రాష్ట్ర ప్రజకు తలనొప్పి!?

ఏ విద్యతో ఏమొచ్చునా?
తెలియనిదా... సర్కారుకి!?
నీ టక్కుటమార్ విద్యలన్ని
తెలియనివా.. లోకానికి!!

ఉట్టికెగర లేనయ్యా..
విధానానికెగురునా!
సీబీఎస్ఈ మాస్కులోన..
తమరి కుట్ర దాగునా!!

-మహాదేవ

## ఇక వర్సిటీల ప్రక్షాళన!

**విద్యారంగ నిపుణులకే వీసీలుగా ఛాన్స్.. నోటిఫికేషన్ జారీ**

భ్రష్టుపట్టిన వర్సిటీ వ్యవస్థను సమూలంగా ప్రక్షాళించేందుకు విద్యామంత్రి చర్యలు మొదలెట్టారు. ఏపీలో గత ఐదేళ్లుగా రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిన వర్సిటీలను సమూలంగా ప్రక్షాళన చేయడానికి కంకణం కట్టామని మంత్రి నారా లోకేశ్ తన ఎక్స్ వేదికలో స్పష్టం చేశారు. ప్రభుత్వంపై బురద జల్లేందుకు మాజీ సీఎం జగన్ వేస్తోన్న పిచ్చి వ్యాఖ్యలపై ఐటీ మంత్రి నారా లోకేష్ తన ఎక్స్ (ట్విటర్) వేదికగా స్ట్రాంగ్ కౌంటర్ సైతం ఇచ్చారు.



3

విధ్వంసం నుంచి

**వికాసానికి..!!**

- 100 రోజుల పాలనలో చంద్రబాబు ఆకాశంవైపు..
- ఐదేళ్ల పాలనలో జగన్‌రెడ్డి పాతాళంవైపు..

4



6

## సెవెన్త్ డే.. ఫిఫ్త్ ప్లాన్!

ప్రకాశం బ్యారేజీ గేట్లవద్ద చిక్కుకున్న బోట్ల తొలగింపు నిపుణుల బృందాలకు సవాల్‌గా మారుతోంది. భారీ బరువున్న బోట్లను తొలగించేందుకు నిపుణుల బృందాలు శతవిధాలా ప్రయత్నిస్తున్నాయి. ఏడోరోజూ బోట్ల వెలికితీత పనుల్లో బెకెమ్ సంస్థ తీవ్రంగా శ్రమించింది. గత వారం రోజులుగా అమలు చేసిన నాలుగు వ్యూహాలు విఫలమవ్వడంతో, సోమవారం మరో ప్రయత్నం చేశారు. బోట్లను ఇనుప గడ్డర్లతో అనుసంధానించి బయటకు తీసే ప్రయత్నం నిరంతరంగా నడుస్తోంది.



6

## సేఫ్‌జోన్‌లో అమరావతి

అమరావతికి ముంపు ప్రమాదముందన్న మాట -రాజకీయ దురుద్దేశంతో గత ప్రభుత్వం సాగించిన విష ప్రచారం. నిజానికి అమరావతి పూర్తి సేఫ్ జోన్‌లో ఉంది. ఇప్పుడే కాదు, భవిష్యత్‌లో కూడా రాజధానికి ఎలాంటి ఇబ్బందీ లేదు, ఉండదు. అమరావతిని మరింత సేఫ్‌జోన్‌లో ఉంచేందుకు రిజర్వాయర్లు, కాల్వల నిర్మాణానికి కూడా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఎలాంటి దుష్ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మున్సిపల్ మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

చైతన్యరథం





# ఇక గ్రీన్ ఎనర్జీ విప్లవం!

- త్వరలో ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024
- 2030నాటికి 72.6 జిడబ్ల్యు పునరుత్పాదక ఇంధనోత్పత్తి లక్ష్యం
- గ్రీన్ ఎనర్జీ గేమ్ ఛేంజర్ కాబోతోంది..
- ఆ విప్లవానికి భారతదేశం నాయకత్వం వహించాలి
- ఏపీలో క్లీన్ ఎనర్జీ గ్లోబల్ వర్శిటీ ఏర్పాటుకు యోచన
- రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్‌లో సీఎం చంద్రబాబు
- రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలపై ముఖ్యమంత్రి ప్రజెంటేషన్
- మూడు రోజుల సమ్మిట్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ





గాంధీనగర్: గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన 4వ గ్లోబల్ రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రెన్యూవబుల్ ఎనర్జీ సెక్టార్‌పై రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు, పెట్టుబడులకు ఆహ్వానంపై సీఎం చంద్రబాబు ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకువచ్చే నూతన విధానాల గురించి పారిశ్రామిక వేత్తలకు వివరించారు. రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో ఏపీలో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయని పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు. ఈ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. '2030నాటికి 72.60 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి ఆంధ్రప్రదేశ్ కట్టుబడి ఉంది. అదే ఏడాదికి మన దేశం 500 గిగావాట్ల పునరుత్పాదక విద్యుదుత్పత్తి సాధిస్తుంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడంవల్ల ఉద్యోగ, ఉపాధి కల్పన, తక్కువ ధరకే విద్యుత్ అందుబాటులోకి రావడం, పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలుస్తుంది. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ అండ్ గ్రీన్ హైడ్రోజన్‌లో రాష్ట్రం విస్తారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది. నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్‌తో పాటు వన్నుమినహాయింపులు, రాయితీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సులభమైన నిబంధనలతో ఏపీ పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంది. ఈ అనుకూల వాతావరణాన్ని ప్రపంచస్థాయి పెట్టుబడిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నా' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

'పునరుత్పాదక ఇంధనంలో ప్రపంచ అత్యుత్తమ పద్ధతులను అవలంబించడం, ఆర్ అండ్ డి, సాంకేతికతను వినియోగించుకోవడం, నాలెడ్జ్‌ను షేర్ చేసుకోవడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి క్లీన్ ఎనర్జీ, సర్క్యులర్ ఎకానమీ కోసం గ్లోబల్ యూనివర్సిటీని రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతున్నాం. రాష్ట్రంలో 40 గిగావాట్ల సౌరశక్తి, 20 గిగావాట్ల పవన శక్తి, 12 గిగావాట్ల పంప్డ్ స్టోరేజ్, 25 గిగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్, 1 ఎంఎంటీపీఏ గ్రీన్ హైడ్రోజన్, డెరివేటివ్స్, 2500 కెఎల్‌పీడీ బయో ఫ్యూయల్స్‌తో పునరుత్పాదక ఇంధన సామర్థ్య లక్ష్యాలను రాష్ట్రం నిర్దేశించుకుంది. ఎలక్ట్రిక్ వాహనాల కోసం 500 పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఏపీలో ఇప్పటి వరకు 4335.28 మెగావాట్ల సోలార్, 4083.57 మెగావాట్ల పవన విద్యుత్, 443 మెగావాట్ల బయో ఎనర్జీ, 36 మెగావాట్ల వేస్ట్ టు ఎనర్జీ ఉత్పత్తి ఉంది. అనంతపురం, కర్నూలు, కడప జిల్లాల్లో దాదాపు 4,000 మెగావాట్ల సోలార్ పవర్ పార్కులను ఏర్పాటు చేశాం. ప్రకాశం జిల్లా, శ్రీ సత్యసాయి జిల్లాలో మరో 2,700 మెగావాట్ల సోలార్ సామర్థ్యం పార్కులు రానున్నాయి" అని సీఎం వివరించారు.

'ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ఏపీలో 10 లక్షల ఇళ్లలో రూఫ్ టాప్ సోలార్ విద్యుదుత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నాం. అలాగే ప్రభుత్వ భవనాలను కూడా సోలార్ విద్యుత్కేంద్రాలుగా మారుస్తాం. గతంలో పీపీపీ విధానం అమలు చేశాం. ఇప్పుడు పీ4 విధానాన్ని పరిచయం చేస్తున్నాను. పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్. పునరుత్పాదక శక్తిలో ప్రజలను భాగస్వాములుగా చేర్చాలని నేను కోరుకుంటున్నాను. రాష్ట్రంలో కొత్తగా ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024ను తీసుకువస్తాం. ఈ పాలసీ ముసాయిదా కింద ప్రతిపాదించబడిన ప్రోత్సాహకాలను వివరిస్తూ, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

'ప్రభుత్వం పవన విద్యుత్ ప్రాజెక్టులు, టర్బైన్ తయారీదారుల అభివృద్ధికి కీలకమైన ప్రోత్సాహకాలను అందిస్తుంది. ఆర్ఈ పరికరాల తయారీకి, ఆర్ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుల అభివృద్ధిని ప్రోత్సహించడానికి ట్రాన్స్‌మిషన్, వీలింగ్ ఛార్జీలను మాఫీ చేస్తుంది. కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి వాటికి వడ్డీ రాయితీలను అందిస్తుంది. ఆర్ఈ పరికరాల తయారీదారులకు ఉత్పత్తి ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. తదుపరి విప్లవం గ్రీన్ ఎనర్జీ విప్లవం. దీన్ని భారతదేశం అందిపుచ్చుకోవాలి" అని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

అనంతపురంలో సోలార్ పార్కుల ఏర్పాటుకుగాను ఆంధ్రప్రదేశ్ తరపున ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కేంద్ర మంత్రి ప్రల్హాద్ జోషి నుంచి అవార్డును అందుకున్నారు. ఈ సదస్సులో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఇతర ఇంధన శాఖ అధికారులు పాల్గొన్నారు. సదస్సుకు వచ్చిన జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి బృందం ప్రత్యేకంగా సమావేశమైంది. రెన్యూవబుల్ ఎనర్జీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు పారిశ్రామిక వేత్తలకు వివరించి ఏపీలో పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.



## దండి కుటీర్‌లో చంద్రబాబు

**మరపురాని ఘటనగా గుర్తుంటుందన్న ముఖ్యమంత్రి.. అనంతరం గుజరాత్ సీఎం తేనీటి విందుకు హాజరు**

గుజరాత్ (చైతన్యరథం): జాతిపిత మహాత్మాగాంధీ జీవిత చరిత్రతో ఏర్పాటు చేసిన దండి కుటీర్‌ను సీఎం చంద్రబాబు సోమవారం సందర్శించారు. రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్ అనంతరం దండి కుటీర్‌ను సందర్శించి కాసేపు అక్కడ గడిపారు. సందర్శకుల పుస్తకంలో తన అభిప్రాయాలను రాశారు. గాంధీజీని స్మరించుకుని ఆయన స్మృతికి నివాళు లర్పించారు. దండి కుటీర్ సందర్శన తన జీవితంలో మరపురాని ఘటనగా గుర్తుండిపోతుందని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు. గాంధీజీ జీవిత చరిత్రను భవిష్యత్తు తరాలు తెలుసుకునేలా దండికుటీర్ ఉందని చెప్పారు. అనంతరం గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ ఆహ్వానం మేరకు ఆయన నివాసంలో తేనీటి విందుకు హాజరయ్యారు. భారతదేశపు రాజకీయాల్లో విజనరీ లీడర్‌గా, అభివృద్ధి పాలకుడిగా చంద్ర బాబు తనకు స్ఫూర్తిగా ఉన్నారని ఈ సందర్భంగా భూపేంద్ర పటేల్ కొనియాడారు. అనంతరం ఆతిథ్యం ఇచ్చిన భూపేంద్రకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.

చైతన్యరథం

# జీవో 67కు చెక్!

## రివర్స్ టెండర్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు




అమరావతి (చైతన్యరథం): వైకాపా ప్రభుత్వ పాలనలో అమల్లోకి తెచ్చిన రివర్స్ టెండరింగ్ విధానం రద్దు చేస్తూ ఏపీ సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వం జారీ చేసిన రివర్స్ టెండర్ జీవో నంబరు 67ను రద్దు చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేసింది. 2019లో జగన్ ప్రభుత్వం తెచ్చిన రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రివర్స్ టెండరింగ్ స్థానంలో పాత సంప్రదాయ టెండరింగ్ విధానం అమల్లోకి తెస్తున్నట్టు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ పనులకు ఇకనుంచి పాత టెండర్ విధానాన్ని అనుసరించాలని జీవోలో స్పష్టం చేసింది.

# నేటి నుంచి మళ్లీ 'ప్రజా వేదిక'



అమరావతి (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నేటినుంచి యథావిధిగా 'ప్రజావేదిక'ను నిర్వహించనున్నట్టు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి, ఎమ్మెల్సీ అశోక్‌బాబు వెల్లడించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ.. విజయవాడను వరదలు ముంచెత్తిన నేపథ్యంలో తాత్కాలికంగా రద్దు చేసిన 'ప్రజావేదిక' కార్యక్రమాన్ని సెప్టెంబర్ 17 నుంచీ తిరిగి పునరుద్ధరిస్తున్నట్టు వెల్లడించారు. ఎన్టీఆర్ భవన్‌లో మంత్రులు, ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని, ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారంనాటి ప్రజావేదికలో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి అందుబాటులో ఉంటారు. బుధవారం నాటి కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, మొహమ్మద్ నజీర్ అహ్మద్‌లు అందుబాటులో ఉంటారన్నారు. 19న గురువారం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే బూర్ల రామాంజినేయులు అందుబాటులో ఉంటారని, గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తారని ఆ ప్రకటనలో అశోక్‌బాబు పేర్కొన్నారు.

# ఇక వర్సిటీల ప్రక్షాళన!

- విద్యారంగ నిపుణులకే వీసీలుగా ఛాన్స్
- నోటిఫికేషన్ జారీ చేశామన్న లోకేష్



అమరావతి (చైతన్య రథం): భ్రష్టుపట్టిన విశ్వవిద్యాలయ వ్యవస్థను సమూలంగా ప్రక్షాళించేందుకు ప్రజా ప్రభుత్వం చర్యలు మొదలు పెట్టింది. ఏపీలో గత ఐదేళ్లుగా రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిన వర్సిటీలను సమూలంగా ప్రక్షాళన చేయడానికి కంకణం కట్టామని రాష్ట్ర విద్యా మంత్రి నారా లోకేశ్ తన ఎక్స్ వేదికలో స్పష్టం చేశారు. దీనిలోభాగంగా రాజకీయాలకు అతీతంగా విద్యారంగ నిపుణులను వీసీలుగా నియమించేందుకు నోటిఫికేషన్ ఇచ్చినట్టు పేర్కొన్నారు. పరిశోధనపై దృష్టి సారించి, ర్యాంకింగ్స్ మెరుగుపరచడమే తమ ప్రభుత్వ లక్ష్యంగా స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వర్సిటీలను జాతీయ, అంతర్జాతీయస్థాయి విద్యా సంస్థలకు దీటుగా తీర్చిదిద్దాలన్న సంకల్పమున్న ఆచార్యుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. ఇందుకు సంబంధించి దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 28 చివరితేదీగా ఆయన తన ఎక్స్ (ట్విటర్)లో తెలిపారు.

***జగన్‌కు లోకేష్ స్ట్రాంగ్ కౌంటర్***

ప్రభుత్వంపై బురద జల్లేందుకు మాజీ సీఎం జగన్ చేస్తోన్న పిచ్చి వ్యాఖ్యలపై ఐటీ మంత్రి నారా లోకేష్ తన ఎక్స్ (ట్విటర్) వేదికగా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 'ఏం చదివావో తెలీదు. ఎక్కడ చదివావో అస్సలు తెలియదు. నువ్వు విద్యా శాఖ గురించి లెక్చర్ ఇవ్వడం వింతగా ఉంది ఫేకు జగన్! కనీస అవగాహన లేకుండా రాత్రి ఆత్మలతో మాట్లాడి ఉదయం మీరు తీసుకున్న నిర్ణయం వెయ్యి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పాలిట శాపంగా మారింది. సీబీఎస్‌ఈ విధానంలో పరీక్షలు రాయడానికి అవసరమైన సామర్థ్యం పెంపు, ఉపాధ్యాయులకు ఎటువంటి శిక్షణ ఇవ్వకుండానే పరీక్షా విధానం మార్చడం వలన పదో తరగతి చదువుతున్న 75 వేలమంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకమైంది. ఆత్మలతో కాకుండా నిపుణులతో చర్చించి వచ్చే విద్య సంవత్సరం 6వ తరగతి నుంచే పరీక్షా విధానంలో మెల్లగా మార్పులు తీసుకొచ్చి సీబీఎస్‌ఈలో పరీక్షలు రాసేందుకు సిద్ధం చేస్తాం. గుడ్లు, చిక్కి, ఆఖరికి ఆయమ్మల జీతాలు కూడా బకాయిపెట్టి పోయిన కంస మామ అయిన మీరు.. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చానని చెప్పుకోవడం విడ్డూరం. మీరన్నట్టే అంత ఉద్ధరించివుంటే.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గినట్టో సెలవివ్వండి' అంటూ మంత్రి లోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## గ్రామసభల నిర్వహణలో

# ఏపీ రికార్డు

## ఆగస్టు 23న ఒకే రోజు 13326 గ్రామసభలు



అమరావతి (చైతన్య రథం): ఏపీలో ఆగస్టు 23న రికార్డుస్థాయిలో ఒకేరోజు 13,326చోట్ల గ్రామసభలు నిర్వహించారు. దీన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ గుర్తించింది. ఈమేరకు రికార్డు ధ్రువపత్రాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు అందజేశారు. పంచాయతీరాజ్ మంత్రిగా పవన్ బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లోనే ప్రపంచ రికార్డు నమోదైంది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. స్వపరిపాలన ఆకాంక్ష ప్రయాణంలో కొత్త మైలురాయి ఆనందంగా ఉందన్నారు. ఇందులో భాగస్వాములైన అధికారులు, స్థానిక సంస్థలు, ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. గ్రామసభలో పాల్గొని దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# కోడెల స్మృతికి నివాళి



అమరావతి (చైతన్యరథం): మూడున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో పల్నాటి ప్రజలకు, తెలుగుదేశం పార్టీకి అన్నివేళలా అండగా నిలిచిన ఒక ధైర్యం కోడెల శివప్రసాదరావు అని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. సోమవారం కోడెల వర్ధంతి దినం సందర్భంగా ఎక్స్ వేదికపై స్పందించిన ముఖ్యమంత్రి.. పల్నాటి ప్రజలకు ఒక ఆత్మీయుడు దూరమైన రోజని విచారం వ్యక్తం చేశారు. కోడెల శివప్రసాదరావు వర్ధంతి సందర్భంగా ప్రజానేత స్మృతికి చంద్రబాబు నివాళి అర్పించారు.

**ప్రజా హృదయాల్లో చిరస్థానం**

ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న నేత మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ అని ఐటీ మంత్రి నారా లోకేష్ నివాళి అర్పించారు. కోడెల వర్ధంతి సందర్భంగా ఎక్స్ వేదికపై స్పందిస్తూ.. పల్నాడు ప్రజలకు మానవత్వ వైద్యం అందించిన డాక్టర్, ప్రజా సంక్షేమం, రాష్ట్ర ప్రగతికి కృషి చేసిన లీడర్‌గా కోడెల శివప్రసాద్ అందించిన స్ఫూర్తివంతమైన సేవలు చిరస్మరణీయమని మంత్రి లోకేష్ నివాళి అర్పించారు.

**పార్టీ కేంద్ర కార్యాలయంలో నివాళ**

పల్నాడు ప్రజల ఆత్మబంధువు, ప్రజా నాయకుడు కోడెల శివప్రసాదరావు సమాజానికి, పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని పార్టీ ప్రముఖులు కొనియాడారు. కోడెల వర్ధంతి సందర్భంగా సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ఆయన సేవలను కొనియాడారు. మూడున్నర దశాబ్దాల తన రాజకీయ జీవితంలో పల్నాడు అభివృద్ధికోసమే ఆయన ప్రతి నిమిషం పనిచేశారని గుర్తు చేసుకున్నారు. ప్రజల సంక్షేమానికి పాటుబడటంతోపాటు.. పార్టీకోసం, కార్యకర్తలకోసం అన్ని సందర్భాల్లో అండగా నిలిచిన గొప్పవ్యక్తి అంటూ నివాళి అర్పించారు. ఆయన సేవలను పల్నాడు నేతలు ఆదర్శంగా తీసుకుని పల్నాడు అభివృద్ధికి, పల్నాడు ప్రజల క్షేమం కోసం పనిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు అశోక్‌బాబు, జంగా కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, పార్టీ నేతలు ఏవి రమణ, ధారపనేని నరేంద్రబాబు, చప్పిడి రాజశేఖర్, దేవినేని శంకర్‌నాయుడు తదితరలు పాల్గొన్నారు.



# విధ్వంసం నుంచి వికాసానికి..!

**చంద్రబాబు 100 రోజుల పాలనలో రాష్ట్రం ఆకాశంవైపు.. ◆ జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో పాతాళంవైపు...**

**అమరావతి (చైతన్య రథం):**

పాలనకు కొలబద్ద అభివృద్ధి, సంక్షేమం, ప్రజల జీవన ప్రమాణస్థాయి. తొలి 100 రోజుల పాలనలో జగన్‌రెడ్డి, చంద్రబాబు పాలనలో కొన్ని అంశాలలో సారూప్యాన్ని గమనిస్తే ప్రజలు ఎవరివైపు సానుకూలంగా ఉన్నారనేది ఇట్టే తెలుస్తుంది. ప్రజలిచ్చిన అవకాశంతో గద్దెనెక్కిన వెంటనే జగన్‌రెడ్డి విధ్వంసం, ప్రతీకార రాజకీయాలకు తెరతీయడంతో.. ఆయన పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఇక కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం, భద్రతకాంక్షించి తీసుకున్న నిర్ణయాలు అభివృద్ధికి బాటలు వేస్తున్నాయి. 2024 జూన్ 12న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు తన 100 రోజుల పాలనలో శక్తివంతమైన నిర్ణయాలతో రాష్ట్రాభివృద్ధికి పునాది వేశారు. పాలనలో అనుభవంతో ఇచ్చిన హామీలు అమలు చేసేలా చర్యలు తీసుకున్నారు. గత ప్రభుత్వంలో గాడి తప్పిన పాలనను గాడిన పెట్టేందుకు వేగంగా నిర్ణయాలు తీసుకున్నారు. సామాన్య ప్రజలనుంచి వ్యాపార వర్గాల వరకూ అందరి సంక్షేమం కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టారు.

**1**

## రూ.4 వేలకు పిన్షన్ల పెంపు

చంద్రబాబు హామీల అమలులో ముఖ్యమైనది పెన్షన్ రూ.4 వేలకు పెంపు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ పెన్షన్ల పెంపును అమలు చేశారు. పెంచిన పెన్షన్ కలుపుకుని ఏప్రిల్ నెలనుంచి బకాయిలతో కలిపి రూ.7 వేలు అందజేశారు. దివ్యాంగులకు, డయాలసిస్ రోగులకు పెన్షన్లను పెంచి మానవత్వం చాటుకున్నారు. ఇలా పింఛన్ల పెంపు ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, డయాలసిస్ రోగులు తదితర నిరుపేద కుటుంబాలకు ఉపశమనం కలిగింది. ప్రభుత్వ ప్రతిష్టను మరింతగా పెంచింది.

### ప్రజాకాంక్షలపై జగన్ తొలి దెబ్బ

2019 మే 30న ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన జగన్‌రెడ్డి తొలి 100 రోజుల పాలనలో నవరత్నాల హామీల్లో ఒకటైన పెన్షన్ల పెంపుపై ఆదిలోనే గండికొట్టారు. పెన్షన్ల పెంపుపై వృద్ధులు ఆశలు పెట్టుకోగా, కేవలం రూ.250 మాత్రమే పెంచి వృద్ధుల ఆశలపై నీళ్లుచల్లారు. ఇచ్చిన హామీకి ఆదిలోనే గండి కొట్టి వృద్ధులకు షాక్ ఇచ్చారు. విడతలవారీగా పెన్షన్లను రూ.3 వేలకు పెంచుతామని కవర్ చేసుకునే ప్రయత్నం చేశారు.

**2**

## మెగా డీఎస్సీతో నిరుద్యోగులకు భరోసా

ఎన్నికలకు ముందు చంద్రబాబు.. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని నెరవేరుస్తూ అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీపై సంతకం చేశారు. నిరుద్యోగ యువతకు 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ విడుదల చేశారు. నిరుద్యోగుల ఆశలకు ఊపిరి పోశారు. ఎన్నో ఏళ్లనుంచి ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల కలలను సాకారం చేసే దిశగా ముందుకు వెళ్తున్నారు.

### ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసానికి నాంది

అదే జగన్.. గద్దెనెక్కిన రోజే.. ప్రజావసరాల కోసం నిర్మించిన ప్రజావేదికను అక్రమకట్టడంగా పేర్కొని కూల్చేసి విధ్వంస పాలనకు నాంది పలికారు. నియంతగా వ్యవహరించి ఉక్కుపాదం మోపారు. ప్రజల ఆకాంక్షలను కాలరాస్తూ ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోకుండా నియంతగా పేరు తెచ్చుకున్నాడు.

**3**

## ఇచ్చిన మాటమేరకు ఉచిత ఇసుక

ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టి గృహ నిర్మాణదారుల్లో ఆర్థికభారాన్ని తగ్గించారు చంద్రబాబు. భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ఉచిత ఇసుకను కేవలం రవాణా చార్జీలు చెల్లించి తీసుకెళ్లేందుకు నూతన విధానాన్ని తెచ్చారు. గత ప్రభుత్వంలో సాధారణ ప్రజలు ఇళ్లు నిర్మించుకోవాలంటే ఇసుకకు భారీగా చెల్లించాల్సి వచ్చేది. వారి కష్టాలను స్వయంగా గమనించిన చంద్రబాబు ప్రభుత్వం.. ఎన్నికల ముందే ఉచిత ఇసుక అందిస్తామని ప్రకటించింది. చెప్పినట్టే ఉచిత ఇసుక విధానాన్ని తెచ్చి నిర్మాణరంగాన్ని గాడిలోపెట్టి భవన నిర్మాణ కార్మికులకు అండగా నిలిచారు.

### ఇసుకను బొక్కిన జగన్ సర్కారు

జగన్‌రెడ్డి పాలన మొదలైన దగ్గర్నుంచే ఇసుక మాఫియాకు శ్రీకారం చుట్టారు. ఇసుక వినియోగదారులపై అధికభారం మోపారు. కొనుగోళ్లు, అమ్మకాలను ఆన్‌లైన్ చేయడం పెద్ద గందరగోళానికి దారి తీసింది. అంతేకాకుండా అనుచరులకే ఇసుక కాంట్రాక్టును అప్పగించి భారీస్థాయిలో దోపిడీకి పాల్పడ్డారు. అధిక ధరలతో ప్రజలపై భారం మోపడమే కాకుండా భవన నిర్మాణ కార్మికులకు ద్రోహంచేయడం జగన్ సర్కార్ అత్యంత దుర్మార్గపు చర్య. ఈ నిర్ణయంతో లక్షలాది కార్మికులు పనుల్లేక ఆకలితో అలమటించారు.

**4**

## అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే.. ఇచ్చిన మాట ప్రకారం అన్న క్యాంటీన్లను పునరుద్ధరించింది. పేదలకు కేవలం రూ.5కే నాణ్యమైన భోజనం, అల్పాహారం అందిస్తూ పేదల కడుపు నింపుతోంది. అన్న క్యాంటీన్లను పునరుద్ధరించడం ద్వారా చంద్రన్న ప్రభుత్వం లక్షలాది పేదల మన్ననలు అందుకుంటోంది.

### అన్న క్యాంటీన్ల మూసివేత

అదే జగన్ సర్కారు హయాంలవో.. అన్నక్యాంటీన్లు మూసేసి పేదల కడుపుకొట్టాడు. అక్కసు రాజకీయాలకు తెరలేపి.. చంద్రన్న ఇచ్చిన వరాన్ని పేదలకు కాకుండా చేశారు. ఈ విషయంలో జగన్‌రెడ్డి తన హీనబుద్ధి బయటపెట్టుకున్నారు. జగన్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా తీసుకున్న అన్న క్యాంటీన్ల రద్దు నిర్ణయం నిరుపేదలు, దినసరి కార్మికులపై తీవ్ర ప్రభావం చూపింది. పేదల కడుపుపై జగన్ సర్కారు బలమైన దెబ్బకొట్టింది.

**5**

## ల్యాండ్ టైటిలింగ్ రద్దు...
## రాజముద్రతో పాసు పుస్తకాలు

గత ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేస్తూ ప్రజలకు ఉపశమనం కలిగించారు చంద్రబాబు. భూముల రీ సర్వే కార్యక్రమాన్ని నిలిపివేశారు. భూముల విషయంలో అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్న రైతులకు నూతన విధానాన్ని ప్రవేశపెట్టారు. జగన్ ప్రభుత్వం ఆయన ఫొటోతో జారీ చేసిన పాసు పుస్తకాల స్థానంలో రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలను జారీ చేశారు. రైతు భూమి హక్కులకు ఆధునిక టెక్నాలజీ వాడకం ద్వారా మరింత భరోసా కల్పించారు. క్యూఆర్ కోడ్ టెక్నాలజీతో భూమి సరిహద్దులు, లోకేషన్ వివరాలను పాసుపుస్తకాల్లో పొందుపరచి భూసమస్యలను తగ్గించడానికి చంద్రబాబు చొరవ చూపారు.

### అమరావతి విధ్వంసం

జగన్.. పాలన మొదలెట్టిన వంద రోజుల్లోనే రాజధాని అమరావతిపై కక్ష ప్రదర్శించారు. అప్పటికే అమరావతి రాజధాని నిర్మాణం, రాష్ట్రాభివృద్ధిపై ఆశలు పెట్టుకున్న ప్రజల కలలను జగన్ సర్కారు చిదిమేసింది. విధ్వంస పాలనకు శ్రీకారంచుట్టిన ఆయన మూడు రాజధానుల సాగుతో అమరావతిని ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యం చేశారు. పనులను ఎక్కడికక్కడే మధ్యలోనే ఆపేశారు. ప్రతీకార రాజకీయాలకు తెరలేపారు. రాజధానికి భూములిచ్చిన రైతుల ఉద్యమాలను ఉక్కుపాదంతో అణిచేశారు. చివరకు ప్రజా రాజధాని ఆకాంక్షను చిదిమేశారు.

**6**

## రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కేంద్రం నిధులు

కేంద్రంతో సంప్రదింపులు జరిపిన చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు తెచ్చుకోవడంలో సఫలీకృతమయ్యారు. కేంద్ర బడ్జెట్‌లో

(మిగతా 5వ పేజీలో)

చైతన్యరథం

## నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకే తొలి ప్రాధాన్యం



- కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్‌గా మాజీ ఐఏఎస్ కృష్ణయ్య
- విజయవాడ ఏపీపీసీబీ కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ

మంగళగిరి (చైతన్యరథం): ఎప్పుడెప్పుడా అని టీడీపీ శ్రేణులు ఎదురుచూస్తున్న నామినేటెడ్ పోస్టుల భర్తీకి తొలి అడుగుపడింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజల కోసం, పార్టీ కోసం కష్టపడిన ఎందరో ఆశావాహులు కీలకమైన నామినేటెడ్ పోస్టుల ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. తొలి నామినేటెడ్ పోస్టును విశ్రాంత ఐఏఎస్ అధికారి పి.కృష్ణయ్య దక్కించుకున్నారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (ఏపీపీసీబీ) ఛైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని సీఎం చంద్రబాబు మరోసారి రుజువు చేశారు. ఈ సందర్భంగా విజయవాడలోని కాలుష్య నియంత్రణ మండలి ప్రధాన కార్యాలయంలో ఛైర్మన్‌గా కృష్ణయ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన కృష్ణయ్యను పార్టీ కార్యాలయ సిబ్బంది, నాయకులు సత్కరించి అభినందించారు. కార్యాలయ సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేశారు.

### మరిన్ని సేవలు అందించాలి

గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ తొలి నామినేటెడ్ పోస్టును బీసీలకు చంద్రబాబు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఏపీపీసీబీ ఛైర్మన్‌గా కృష్ణయ్య రాష్ట్రానికి మరిన్ని విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. తనకున్న అపారమైన అనుభవంతో ప్రభుత్వానికి, ప్రజలకు మరిన్ని ఉన్నతమైన సేవలు అందించాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అశోక్‌బాబు, ప్రోగ్రాం కమిటీ ఇన్‌చార్జ్ నున్న రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



**విరాళాల వెల్లువ: దాతలకు మంత్రి లోకేష్ అభినందన**

రాష్ట్రంలో వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు పెద్ద ఎత్తున ముందుకురావడం అభినందనీయమని మంత్రి నారా లోకేష్ అన్నారు. వరద బాధి తుల సహాయార్థం సోమవారం ఫ్రీ యూనిక్ సంస్థ డైరెక్టర్ అనిల్‌కుమార్ చిగురుపాటి రూ.15 లక్షలు, ప్రఖ్యాత గుండె వైద్య నిపుణులు ఆళ్ల గోపాలకృష్ణ గోఖలే రూ.10 లక్షల విరాళాన్ని మంత్రి లోకేష్‌కు అందజేశారు. బాధితులను ఆదుకునేందుకు గతంలో ఎన్నడూ లేని విధంగా స్వచ్ఛందంగా ముందుకువస్తున్న దాతలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# విధ్వంసం నుంచి వికాసానికి..!

(4వ పేజీ తరువాయి)

ప్రజా రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు సాధించటంలో విజయం సాధించారు. అంతేకాకుండా రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తున్నారు. గత ప్రభుత్వం క్రూరత్వానికి బలైన రాజధాని కౌలు రైతులకు ఊరటనిస్తూ రూ.400 కోట్లు విడుదల చేశారు.

### రివర్స్ టెండరింగ్‌తో జగన్ రివర్స్ పాలన

సాగునీటి ప్రాజెక్టుల్లో రివర్స్ టెండరింగ్‌తో ప్రాజెక్టుల నిర్మాణం ముందుకు సాగకుండా రైతులను దారుణంగా దెబ్బతీశారు. రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును రివర్స్ టెండరింగ్ పేరుతో నిలిపివేసి అభివృద్ధికి బదులుగా రివర్స్ పాలనకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో తీవ్రజాప్యం రాష్ట్రానికి పెద్దదెబ్బగా మారింది. ప్రాజెక్టు సకాలంలో పూర్తికాకపోవడంతో రైతులు, ప్రజలు, మొత్తం రాష్ట్రమే తీవ్రంగా నష్టపోయింది.

## 7

### గంజాయి నియంత్రణకు కమిటీ, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

రాష్ట్రంలో గంజాయి మాఫియాకు చెక్ పెట్టేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఐదుగురు మంత్రులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఆ కమిటీ గంజాయి నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుండటంతో గంజాయి స్మగ్లర్లకు అడ్డుకట్టపడింది. అంతేకాకుండా గంజాయి మాఫియా సమాచారం ఇచ్చేవారికి ప్రోత్సాహకాలు ప్రకటించి ప్రజలకూ భాగస్వామ్యం కల్పించారు. టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటుచేసి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌తో గంజాయి అక్రమార్కులను అణచివేయడం కోసం చేపడుతున్న చర్యలు సఫలీకృతమవుతున్నాయి.

### ప్రతిపక్షంపై జగన్ కక్షసాధింపు చర్యలు

30 కీలక ప్రాజెక్టులను నిలిపివేసి జగన్ తన ప్రతీకార వైఖరిని ప్రదర్శించారు. ప్రాజెక్టులపై విచారణ పేరుతో అభివృద్ధికి తీవ్ర ఆటంకాలు కలిగించారు. కేవలం రాజకీయ కక్షపూరిత చర్యలతో పాత ప్రాజెక్టులను నిలిపివేసి ప్రజా సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేశారు. ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టడంపైనే దృష్టిసారించి పాలనను గాలికొదిలారు.

## 8

### అత్యాచార నిందితులకు కఠిన శిక్షలు

రాష్ట్రంలో మహిళల భద్రతకు చంద్రబాబు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. చీరాల అత్యాచారం, హత్య కేసును 48 గంటల్లో ఛేదించింది. అనకాపల్లిలో బాలిక హత్య కేసులో నిందితుడు సురేష్ ఆత్మహత్య చేసుకోవడం ద్వారా చంద్రబాబు ప్రభుత్వ కఠిన వైఖరిని మరోసారి స్పష్టం చేసింది. నంద్యాల జిల్లా ముచ్చుమర్రి ఘటనలో నిందితులను పట్టుకోవడం ద్వారా మహిళల భద్రతకు కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చాటిచెప్పారు. అంతేకాకుండా మహిలలపై నేరాలను అరికట్టేందుకు ఎప్పటికప్పుడు వేగవంతమైన చర్యలు తీసుకుంది.

### విద్యుత్ ఒప్పందాల రద్దు... కేంద్రంతో చీవాట్లు

విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను రద్దుచేస్తూ జగన్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయంతో పారిశ్రామికాభివృద్ధి కుంటుపడింది. ఈ నిర్ణయం అటు విద్యుదుత్పత్తిదారులను, ఇటు పరిశ్రమల యాజమాన్యాలను, కేంద్రాన్ని కలవరపెట్టింది. తుగ్లక్ నిర్ణయంతో రాష్ట్రంలో పరిశ్రమలపై తీరని దెబ్బపడింది. విద్యుత్ రంగం కుదేలైంది.

## 9

### వరదల్లో దగ్గరుండి సహాయక చర్యలు

ఇటీవల విజయవాడ, తర్వాత ఏలేరుకు వచ్చిన భారీ వరదలు ప్రజలను తీవ్ర ఇబ్బందుల కు గురిచేశాయి. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లోనూ చంద్రబాబు నేరుగా రంగంలోకి దిగి సహాయక చర్యలను పర్యవేక్షించారు. వరదలు తగ్గి జనజీవనం సాధారణ స్థితికి చేరేవరకు రేయింబవళ్లు ప్రజల కోసం ఆయన పడిన తపన అభినందనీయం. వరద బాధితులకు భరోసా ఇస్తూ తక్షణ చర్యల ద్వారా ప్రాణ నష్టాన్ని తగ్గించగలిగారు. అటు సహాయక చర్య లు ముమ్మరం చేయడం, మంత్రులు ముంపు ప్రాంతాలను స్వయంగా పర్యవేక్షించేలా చేయ డం, కేంద్ర సహాయం తీసుకోవడం ద్వారా బాధితులకు ఉపశమనం కలిగింది. చంద్రబా బు నాయకత్వం, కార్య దీక్షతకు ఈ ఘటనలే నిదర్శనం.

### ప్రజారోగ్యానికి జగన్ పాతర

డెంగ్యూ, మలేరియావంటి సీజనల్ వ్యాధుల సమయంలో ప్రభుత్వ యంత్రాంగం చేతులెత్తేసింది. ప్రజలు ప్రాణాలతో పోరాడుతుంటే చోద్యం చూసింది. ఆసుపత్రులలో సౌకర్యాలపై దృష్టి సారించలేదు. ప్రజల సమస్యలమీద కంటే ప్రతిపక్షాలను ఎలా ఇబ్బంది పెట్టాలన్న దానిపైనే వ్యూహరచనలకు పరిమితం కావడంతో తొలి వందరోజుల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది.

## 10

### దేవాదాయ శాఖ ప్రక్షాళనకు శ్రీకారం

దేవాదాయ ధర్మాదాయ శాఖను ప్రక్షాళన చేయటం ద్వారా గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలపై దిద్దుబాటు చర్యలు చేపట్టింది. అర్చకులకు రూ.10 వేల నుంచి రూ.15 వేలు పెంపు, వేద విద్యను అభ్యసించిన బ్రాహ్మణులకు యువగళం ద్వారా నిరు ద్యోగ భృతి, ఆలయాల్లో నాయీ బ్రాహ్మణులకు కనీస వేతనం రూ.15 వేలు నుంచి రూ.25 వేలు పెంపు వంటి సంచలనాత్మక నిర్ణయాలు తీసుకుంది. దేవాలయాలు, పూజారులపై గత ప్రభుత్వంలో జరిగిన దాడులపై ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి దేవాలయాల పరిరక్షణ కోసం చంద్రబాబు ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన అతి తక్కువ కాలంలోనే చర్యలు తీసుకుంది.





### పరిశ్రమలపై ప్రతికూల ప్రభావం

ప్రైవేటు పరిశ్రమలలో స్థానికులకు 75 శాతం ఉద్యోగాల కోటా విధించడం రాష్ట్రంలో పెట్టుబడిదారులను భయపెట్టింది. ఈ విధానం పరిశ్రమల అభివృద్ధికి ఆటంకంగా మారాయి. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయంగా వ్యాపార వర్గాలనుంచి విమర్శలు తలెత్తాయి. దాంతో పెట్టుబడులు పెట్టేందుకు పరిశ్రమలు జంకే భయానక పరిస్థితి రాష్ట్రంలో చోటుచేసుకుంది.

వంద రోజుల పాలనలో ఎన్డీయే సర్కారు సాధించిన విజయాలతో గత ప్రభుత్వాన్ని పోల్చిచూస్తే.. చంద్రబాబు నిర్మాణాత్మక అభివృద్ధివైపు వెళ్తే.. జగన్‌రెడ్డి నిర్మాణాత్మక విధ్వంసంవైపు ప్రయాణం సాగించిన దృశ్యం స్పష్టంగా గోచరిస్తుంది. రాజకీయాలు పక్కన పెట్టి బాధ్యతాయుత పాలనకు సిద్ధమవుదామంటూ ఆదిలోనే పిలుపునిచ్చిన చంద్రబాబు.. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పెన్షన్ విధానం జీపీఎస్ (గ్లోబల్ పింఛన్ సిస్టమ్)ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ కోసం కమిటీ వేశారు. ఎన్నో ఏళ్ల నుంచి వారు చేస్తున్న ఆందోళనలకు పరిష్కారం చూపేందుకు ముందడుగు వేయడం ద్వారా ఉద్యోగుల్లో విశ్వాసం పొందారు. తమకు చంద్రబాబు ప్రభుత్వంలోనే న్యాయం జరుగుతుందన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తున్నారు.

### విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగుల పంపిణీ

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు ఉచితంగా పంపిణీ చేయడం ద్వారా విద్యార్థుల్లో ఆర్థిక భారాన్ని తగ్గించారు. ఐఐటీ, ఎన్ఐటీలో దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక ప్రవేశాలు కల్పించడం వంటి సత్వర చర్యలు ప్రభుత్వంపై విద్యావ్యవస్థ పట్ల ఉన్న అంకితభావాన్ని స్పష్టం చేస్తుంది. అంతేకాకుండా విద్యార్థులకు ఎదురైన సమస్యలకు సత్వరం పరిష్కారం చూపి వారు నష్టపోకుండా తీసుకున్న చర్యలు ప్రభుత్వంపై వారిలో విశ్వాసాన్ని పెంచాయి.

బాబుది సంక్షేమం.. జగన్‌ది సంక్షోభం!

తొలి 100 రోజుల్లో జగన్‌రెడ్డి విధ్వంస పాలనకు తెరలేపి రాష్ట్రాభివృద్ధికి అవరోధమైతే.. చంద్రన్న పాలన అభివృద్ధి, సంక్షేమంతో ముందడుగు వేసింది. పెన్షన్ పెంపుతో ప్రారంభమైన చంద్రబాబు పాలన అన్నక్యాంటీన్ల పునరుద్ధరణ, ఉచిత ఇసుక విధానం, మహిళల భద్రతపై చర్యలు, అమరావతి నిర్మాణం పునరుద్ధరణ, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి తీసుకున్న చర్యలతో సుస్థిరమైన అభివృద్ధికి బాటలు వేశారు. చంద్రబాబు ప్రజల కోసం అందిస్తున్న ప్రజాహిత పాలనకు ప్రజలు నూటికి నూరుశాతం మార్కులు వేస్తున్నారు. జగన్‌రెడ్డి 100 రోజుల పాలనలో విధ్వంసకర విధానాలను దేశం మొత్తం చూసింది. అభివృద్ధి అనే మాట పక్కన పెట్టి కక్ష పూరిత రాజకీయాలను నడిపించారు. ప్రతి రంగాన్ని విధ్వంసం చేసి తిరోగమనంలోకి నెట్టారు. మొదటి మూడు నెలల్లోనే జగన్ రెడ్డి విధ్వంసపాలన ప్రజలకు తెలిసొచ్చిందనడంలో ఎలాంటి సందేహాలు అక్కర్లేదు.

-కొనపల స్వరూప, అనలిస్ట్

# సేఫ్‌జోన్‌లో అమరావతి

- కృష్ణానది వల్ల రాజధానికి ఎలాంటి ఇబ్బందీ లేదు
- వైసీపీ చేసిన ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు
- రాజధానిలో కాల్వలు, రిజర్వాయర్ల నిర్మాణం
- పటిష్టంగా ఐకానిక్ భవనాలు, క్వార్టర్లు
- ఎలాంటి ఇబ్బంది లేదంటూ నిపుణుల నివేదిక
- రాజధాని రైతులకు రెండ్రోజుల్లో కౌలు నిధులు
- పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ వెల్లడి



అమరావతి (చైతన్యరథం): గత ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంతో అమరావతి మునిగిపోతుందని విష ప్రచారం చేసిందని పురపాలక మరియు పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. అమరావతి పూర్తిగా సేఫ్‌జోన్‌లో ఉందని, ఎలాంటి ఇబ్బందీ లేదని మంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ ప్రమాదం లేదని, దుర్మార్గుల దుష్ప్రచారాలు ప్రజలు నమ్మొద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. సోమవారం విజయవాడలోని సీఆర్‌డిఏ ప్రధాన కార్యాలయంలో మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

**అమరావతికి ముంపు లేకుండా రిజర్వాయర్లు నిర్మాణం**

అమరావతి రాజధానికి పనికిరాదని గత ప్రభుత్వం ప్రచారం చేయడంతో పాటు ప్రపంచబ్యాంకుకు కూడా నిధులు ఇవ్వొద్దని లేఖలు రాసిందని గుర్తు చేశారు. ఇప్పుడు కృష్ణానదికి రికార్డు స్థాయిలో 11.43 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందీ కలగలేదన్నారు. అమరావతి డిజైన్ సమయంలోనే వరద ఇబ్బందులు లేకుండా కాల్వలు, రిజర్వాయర్లు ప్రతిపాదనలు చేశామని గుర్తు చేశారు. కొండవీటి వాగు, పాలవాగుల ప్రవాహంతో పాటు గ్రావిటీ కెనాల్స్ డిజైన్ చేశామని మంత్రి వివరించారు. వచ్చే వర్షాకాలం నాటికి ఈ మూడు కెనాల్స్‌ను పూర్తిచేసేలా త్వరలోనే టెండర్లు పిలుస్తామన్నారు. అనంతవరం నుంచి ఉండవల్లి వరకూ 23.6 కిమీలతో కొండవీటి వాగు, దొండపాడు నుంచి కృష్ణాయపాలెం వరకూ 16.7 కి.మీ మేర పాలవాగు, వైకుంఠపురం గ్రావిటీ కెనాల్‌ను 8కిమీ మేర అభివృద్ధి చేయనున్నట్టు మంత్రి వివరించారు. మొత్తం 48.3 కి.మీ మేర ఈ మూడు కాలువలు అభివృద్ధి చేస్తామని, వాగులు కొన్నిచోట్ల ఉండాల్సిన దానికంటే కుచించుకుపోయాయన్నారు. గత పందేళ్లలో కృష్ణానదికి వచ్చిన వరద ప్రవాహాన్ని పరిగణనలోకి తీసుకుని మూడు కాల్వలు అభివృద్ధి చేస్తున్నట్టు మంత్రి చెప్పారు. వీటితో పాటు 6 రిజర్వాయర్లు నిర్మాణం కూడా చేపడుతున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు.

సీడ్ కేపిటల్ లోపల నీరుకొండవద్ద 0.4 టీఎంసీ, కృష్ణాయపాలెంవద్ద 0.1టీఎంసీ, శాఖమూరువద్ద 0.01టీఎంసీ సామర్థ్యంతో రిజర్వాయర్లు, సీడ్ కేపిటల్ వెలుపల లాంవద్ద 0.3 టీఎంసీ, పెదపరిమి వద్ద 0.2 టీఎంసీ, వైకుంఠపురం వద్ద 0.3 టీఎంసీ సామర్థ్యంతో మొత్తం ఆరు రిజర్వాయర్లు నిర్మాణం చేపడుతున్నామని మంత్రి నారాయణ వివరించారు. .ఎంతవర్షం వచ్చినా సరే కాలువలు, రిజర్వాయర్లు సరిపోతాయన్నారు. ఒకవేళ ఇవి నిండిపోయినా సరే కృష్ణా నదిలోకి పంపింగ్ చేసేందుకు కూడా ప్రతిపాదనలు ఉన్నట్లు మంత్రి చెప్పారు. 12,350 క్యూసెక్కుల కెపాసిటీతో ఉండవల్లి వద్ద, 4000 క్యూసెక్కుల కెపాసిటీతో బకింగ్‌హాం కెనాల్‌లోకి, 5650 క్యూసెక్కుల కెపాసిటీతో వైకుంఠపురంవద్ద లిఫ్టులు ఏర్పాటు చేస్తామని వివరించారు. అన్నీ పూర్తయితే ఎంత వర్షం పడినా ఒక్క చుక్క నీరు నిల్వ ఉండదని, భవిష్యత్తులో కృష్ణా నదికి మరింత భారీ వరద వచ్చినప్పటికీ రాజధాని అమరావతికి ఎలాంటి ఢోకా ఉండదని స్పష్టం చేశారు. మరోవైపు కృష్ణానదికి 15 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చినా తట్టుకునేలా కరకట్టను బలోపేతం చేసేలా రీడిజైన్ చేస్తామన్నారు.

**భవనాలన్నీ పటిష్టమేనని నిపుణుల నివేదిక**

రాజధానిలో 2014-19మధ్య నిర్మించిన భవనాలు మధ్యలోనే నిలిచిపోయాయి. గత ప్రభుత్వం వాటిని పట్టించుకోకపోవడంతో ఆయా భవనాలు సామర్థ్యం ఎలా ఉందనే దానిపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. దీనికోసం ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ చెన్నై బృందాలకు భవనాలు పరిస్థితిపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని కోరింది. ఈ నివేదిక ప్రభుత్వానికి అందింది. ఐకానిక్ భవనాలైన సెక్రటేరియట్ టవర్లు, హైకోర్టుతో పాటు అధికారులు, ఉద్యోగుల కోసం నిర్మించిన 3600 ఫ్లాట్‌లకు ఎలాంటి ఇబ్బందీ లేదని.. వాటి నిర్మాణం కొనసాగించవచ్చని నివేదికలు అందినట్టు మంత్రి నారాయణ వెల్లడించారు. ఆయా నిర్మాణాల పనులకు రాబోయే రెండు నెలల్లో టెండర్లు పిలుస్తామన్నారు. ఐకానిక్ భవనాల రాఫ్ట్ ఫౌండేషన్ కూడా బలంగా ఉందన్నారు. అమరావతిలో జంగిల్ క్లియరెన్స్ పనులకు వర్షాలవల్ల ఇబ్బంది కలిగిందని.. త్వరలో పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

**రాజధాని రైతులకు రేపో ఎల్లుండో కౌలు నిధులు జమ**

రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు ఒక ఏడాది కౌలు కింద రూ. 175 కోట్ల రూపాయలను రేపు లేదా ఎల్లుండి జమ చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు. రాజధానిలోని కొన్ని గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ కింద గతంలో రైతులు భూములు ఇవ్వలేదని... అలాంటి వారు ప్రస్తుతం భూములిచ్చేందుకు ముందుకొస్తున్నారని మంత్రి వివరించారు. అలా భూములు ఇస్తానంటే వారి ఇంటికి స్వయంగా నేనే వెళ్లి అంగీకార పత్రాలు తీసుకుంటానని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన వివిధ రకాల పన్నులకు గడువు ఈనెల 30తో ముగిస్తున్నప్పటికీ, వరదల కారణంగా ఆయా ప్రాంతాల వారికి వెసులుబాటు కల్పించేలా గడువు పొడిగిస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.



## మరింత మర్యాదగా..!

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో బ్రిటిష్ వారసత్వ రాచరిక వ్యవస్థకు స్వస్తి పలుకుతున్నారు. రాజరికపు విధానానికి స్వస్తిపలికి.. మర్యాదపూర్వక సేవలు అందించాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆగమేఘాల మీద మార్పులు చోటు చేసుకుంటున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉండే ప్రత్యేక చాంబర్, రెయిలింగ్ వంటివన్నీ తొలగించేలా అధికారులు చర్యలు చేపట్టారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోదియా జారీ చేసిన ఆదేశాలతో ఆదివారం నుంచే పనులు మొదలయ్యాయి. ఇప్పటివరకు సబ్ రిజిస్ట్రార్ పోడియం ఎత్తులో, చెక్కలతో కూడిన రెయిలింగ్‌తో ఉండేది. ఆ ఛాంబర్లోకి వెళ్లకుండా చిన్న తలుపు కూడా ఉండేది. అందులో సబ్ రిజిస్ట్రార్ ఎత్తులో కూర్చునేవారు. క్రయ విక్రయాలకు వచ్చినవారు ఎవరైనా సరే.. సబ్ రిజిస్ట్రార్ ముందు నిల్చొని ఉండాల్సిందే. ఇప్పుడిదంతా మారుస్తున్నారు.

**కూర్చోబెట్టి.. నీరు, టీ ఇచ్చి..**

అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోని అధికారుల మాదిరిగానే సబ్ రిజిస్ట్రార్లు కూడా కూర్చునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎత్తయిన కుర్చీ తొలగిస్తున్నారు. వారిముందు సామాన్యులూ కూర్చునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. క్రయ, విక్రయదారులు ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వస్తే వారికి తాగునీరు అందించడంతో పాటు వీలైతే టీ, కాఫీ అందించాలని మెమోలో పేర్కొన్నారు.

**మంగళవారం నాటికి సిద్ధం!**

ఈమేరకు విశాఖపట్నం, పశ్చిమగోదావరి జిల్లాలోని ఆకివీడు తదితర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందుకు తగ్గట్లు ఆదివారం మార్పులు చేశారు. సోమవారం సెలవు రోజు కావడంతో రాష్ట్రవ్యాప్తంగా 290 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మార్పులు చేసి, మంగళవారం నాటికి స్నేహపూర్వక కార్యాలయాలను అందుబాటులోకి తీసుకొచ్చేలా పనులు చేస్తున్నారు.

## సెవెన్త్ డే.. పిఫ్త్ ప్లాన్!

**బోట్లు తొలగింపునకు ముమ్మర యత్నం - నిపుణులకు సవాల్‌గా మారుతోన్న వైనం**

విజయవాడ (చైతన్యరథం): ప్రకాశం బ్యారేజీ గేట్ల వద్ద చిక్కుకున్న బోట్ల తొలగింపునకు ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఏడోరోజూ బోట్ల వెలికితీత పనుల్లో బెకెమ్ సంస్థ ఇంజినీర్లు, అధికారులు, సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకు అమలు చేసిన నాలుగు వ్యూహాలు విఫలమవడంతో సరికొత్త ప్రణాళికతో బోట్లను బయటకు తెచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఒక్కోటి 40 టన్నుల బరువుండి నదిలో ఇసుక డ్రెడ్జింగ్ చేసే రెండు భారీ ఇసుక బోట్లను ఇనుప గడ్డర్లతో అనుసంధానించిన ఇంజినీర్లు.. వాటిని ప్రకాశం బ్యారేజ్ గేట్ల వద్దకు తీసుకువచ్చారు. ఈ రెండు భారీ బోట్లు 300 టన్నులకు పైగా బరువును అవలీలగా లాగేలా గడ్డర్లను అమర్చారు.

కృష్ణా నదిలో బ్యారేజీ 67వ గేటు వద్ద చిక్కుకున్న భారీ బోటును పైకి తీసుకు వచ్చి రెండు పడవల మధ్య భాగంలో గొలుసులు, పగ్గాలతో గట్టిగా కట్టారు. రెండు పడవలను ఒకేసారి నడుపుతూ చిక్కుకున్న పడవను ఒడ్డుకు లాక్కుని వచ్చేలా ప్రణాళికను అమలు చేస్తున్నారు. గత ఆరు రోజులుగా 4 రకాల ప్లాన్లను ఇంజనీర్లు అమలు చేయగా అన్నీ విఫలమయ్యాయి. తొలుత వంద టన్నుల బరువు ఎత్తే రెండు భారీ క్రేన్లతో బోట్లకు కట్టి ఎత్తే ప్రయత్నం చేయగా విఫలమైంది. డైవింగ్ టీంలతో బోట్లను రెండు భాగాలుగా ముక్కలు చేసి బయటకు తీసేందుకు చేసిన ప్రయత్నమూ ఫలించలేదు.

భారీ పడవలను వెలికి తీయడంలో అనుభవమున్న కాకినాడకు చెందిన అబ్బులు టీంను రంగంలోకి దింపారు. భారీ పడవలకు పగ్గాలకు కట్టి వెనక్కి లాగగా 20 మీటర్ల దూరం వచ్చి ఇసుకలో చిక్కుకుని పైకి రాలేదు. ఆదివారం పొక్లెయిన్‌కు తాళ్లు కట్టి రోజంతా లాగినా కేవలం 5 మీటర్లు మాత్రమే కదిలి.. బయటకు రాకుండా మొరాయించాయి. దీంతో సోమవారం కొత్త ప్లాన్‌ను అమలు చేస్తున్నారు. ప్లాన్ సఫలమైతే ఒక బోటును వెలికి తీయనున్నట్లు అధికారులు తెలిపారు.

మూడు రోజుల కిందట కాకినాడ నుంచి నిపుణుల బృందాన్ని రంగంలోకి దింపారు. వీరు గేట్లవద్ద చిక్కుకున్న మూడు బోట్లను నీటిలోనుంచే ఎగువకు తీసుకెళ్లాలనుకున్నా వీలుకాలేదు. ఆదివారం దుర్గాఘాట్ వైపు పొక్లెయిన్లు పెట్టి భారీ ఇనుప రోప్లతో లాగే ప్రయత్నం చేసినా ఫలితం లేదు. దీంతో అధికారులు, నిపుణులు కొత్త ప్రణాళికవైపు దృష్టి పెట్టాల్సి వచ్చింది.







# బందరు అభివృద్ధికి నాదీ భరోసా

- మూడు నెలల్లో 1338 అర్జీలు పరిష్కరించాం
- వరదలతో నష్టపోయిన ప్రతిఒక్కరికీ నష్టపరిహారం
- వైసీపీ బురద రాజకీయాలు చేయడం సిగ్గుచేటు
- పడవలతో గుద్ది ప్రకాశం బ్యారేజీ విధ్వంసానికి కుట్ర
- అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు
- ప్రజాదర్బార్‌లో మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరిక





మచిలీపట్నం (చైతన్యరథం): ప్రజలకు అండగా నిలిచే విషయంలో వెనుకడుగు వేసేది లేదని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏడుసార్లు ప్రజాదర్బార్ నిర్వహించామని, గత రెండు వారాలుగా రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు, విజయవాడలో నెలకొన్న అసాధారణ పరిస్థితుల కారణంగా నిర్వహించుకోలేక పోయామని చెప్పారు. మచిలీపట్నంలో సోమవారం ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రజాదర్బార్‌లో 1338 అర్జీలు వచ్చాయని తెలిపారు. పది రోజుల క్రితం కురిసిన వర్షాల కారణంగా ఉమ్మడి కృష్ణా జిల్లా మొత్తం నీట మునిగింది. ఎన్నడూ లేని విధంగా 11.48 లక్షల క్యూసెక్కుల వరద నీరు రావడంతో జిల్లా మొత్తం ముంపునకు గురైంది. 11.70 లక్షల క్యూసెక్కుల సామర్థ్యం కలిగిన ప్రకాశం బ్యారేజీకి 11.48 లక్షల వరద రావడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. ఇంతటి వరద కళ్ల ముందు కనిపిస్తున్నా ప్రజలు భయపడకుండా సహాయక చర్యలకు ముందుకొచ్చారు. ప్రజలు, అధికారులు పకడ్బందీగా పనులు చేయడంతోనే ప్రాణాపాయం లేకుండా చేసుకున్నాం. ప్రకాశం బ్యారేజీ దిగువన కట్టలపై తెల్లవార్లూ కాపలా కాసి మరీ ప్రజలను అప్రమత్తం చేశామని తెలిపారు. ఎక్కడైనా గండి పడే అవకాశం ఉందనిపిస్తే ముందుగానే ఇసుక బస్తాలు వేసి నీరు జనావాసాల్లోకి చేరకుండా అడ్డుకుని ప్రాణాలు పోకుండా చూసుకున్నారు. అలాంటి వారందరికీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు.

***గత ప్రభుత్వ నిర్వాకంతోనే విజయవాడకు ఈ దుస్థితి***

గత ప్రభుత్వ మయాంలో పోలవరం కుడి కాలువ మట్టితో ఇతర కాలువల కట్టలు బలోపేతం చేసే అవకాశం ఉన్నా అలా చేయలేదు. పైగా మట్టిని అమ్ముకుని జేబులు నింపుకున్నారు. ఫలితంగా ఒక్క మచిలీపట్నం నియోజకవర్గంలోనే 42 వేల హెక్టార్లకు పైగా పంటలు నీట మునిగాయి. లంక గ్రామాల్లో వేలాది ఇళ్లు దెబ్బతిన్నాయి. వారందరికీ నిత్యావసర సరుకులిచ్చాం. ఆహారం సకాలంలో అందించి ఆకలితో బాధపడకుండా చూసుకున్నాం. అదే సమయంలో నష్టం అంచనాలను కూడా సిద్ధం చేశాం. త్వరలోనే పరిహారం అందజేతకు కూడా సన్నాహాలు చేస్తున్నాం. ప్రతిఒక్కరికీ నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇప్పటికే ఇన్సూరెన్స్ కంపెనీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల సర్వీస్ సెంటర్లతో ముఖ్యమంత్రి చర్చించారు. కేంద్ర బృందం రెండు సార్లు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి నష్టాన్ని అంచనా వేసింది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ పంటలన్నింటినీ దగ్గరుండి పరిశీలించారు. ప్రతి రైతునీ కేంద్రం ఆదుకుంటుందని భరోసా కల్పించారు. అదే సమయంలో బుడమేరును పునరుద్ధరించేందుకు కేంద్రం నుండి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రజల కోసం ప్రభుత్వ యంత్రాంగం మొత్తం రేయింబవళ్లు శ్రమించి పనిచేస్తుంటే ఒక్కరోజు వచ్చి జగన్ రెడ్డి నానా యాగీ చేస్తుండడం సిగ్గుచేటని మండిపడ్డారు.

**బెజవాడను శ్మశానం చేసేందుకు కుట్రలు చేశారు**

విజయవాడకు మణిహారం లాంటి ప్రకాశం బ్యారేజీని సైతం కూల్చేందుకు ప్రయత్నిం చడం సిగ్గుచేటు. దాదాపు 40-50 టన్నుల బరువుండే పడవలను ఒకదానితో ఒకటి కట్టి కూల్చాలనుకోవడాన్ని మించిన మూర్ఖత్వం ఇంకోటి ఉంటుందా? జగన్‌రెడ్డి నిర్వాకం కారణంగా బుడమేరుకు గండ్లు పడ్డాయి. 32 డివిజన్లు నీట మునిగాయి. లక్షలాది మంది అవస్తలు పడుతున్నారు. గన్నవరం, గుడివాడ, పెనమలూరు నియోజకవర్గాలు సహా కొల్లేరు వరకు అనేక ప్రాంతాల్లో లక్షలాది మందిని అవస్థలకు గురి చేశాడు. సహాయక కార్యక్రమాలపై కూడా జగన్ రెడ్డి విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఏ ఒక్కరికీ ఆహారం అందలేదు అనే మాట రాకుండా పనిచేస్తుంటే.. తూతూ మంత్రంగా వచ్చి హడా వుడి చేస్తున్నాడు. బాధితుల వద్ద గంట కూడా నిలబడని వ్యక్తి జైల్లో ఉన్న నేరస్తులను పరామర్శించడానికి పరిగెత్తుకుంటూ వెళ్లాడని ధ్వజమెత్తారు. విజయవాడ వరద సహాయక కార్యక్రమాల్లో భాగస్వాములైన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజల కోసం తపించి పోరాట పటిమతో సహాయ సహకారాలు అందించిన ప్రతిఒక్కరికీ జిల్లా ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి రామకృష్ణ, బీజేపీ ఇన్‌చార్జి సోమిశెట్టి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల్లో భూమా అఖిలప్రియ పర్యటన

- విషజ్వరాల బాధితులకు పరామర్శ
- తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశాలు



ఆళ్లగడ్డ (చైతన్యరథం): చాగలమర్రి మండలం తోడేళ్లపల్లె, మల్లెవేముల గ్రామంలో విషజ్వరాలతో పలు కుటుంబాలు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సోమవారం గ్రామంలో పర్యటించారు. బాధితుల ఇళ్లకు వెళ్లి పరామర్శించిన తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఊరంతా శానిటైజింగ్ చేయించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో రెండురోజుల పాటు పక్క ఊరు నుంచి తాగునీరు తెప్పించి ప్రజలందరికీ అందించాలని సూచించారు. విషజ్వరం, దగ్గు, జ్వరము, జలుబు వంటి లక్షణాలు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని, ఆశా వర్కర్లు మీకు అందుబాటులో ఉంటారని తెలిపారు. తోడేళ్లపల్లె గ్రామంలో 15 కేసులు, మల్లెవేముల గ్రామంలో 12 కేసులు ఉన్నాయనిచ, వారి రక్త నమూనాలు పంపించామని మంగళవారం ఉదయం రిపోర్ట్స్ వస్తాయని చెప్పారు. డెంగ్యూ, మలేరియా ఉంటే అధికా రులందరూ అక్కడే ఉండి తగిన జాగ్రత్తలు తీసుకుంటారని వివరించారు. సీజనల్ వ్యాధులు ఉంటే చిన్నపిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని, వేడి నీరు తాగాలని సూచించారు. రెండురోజుల పాటు బయట ఊర్లో నుంచి అధికారులు వాటర్ ట్యాంకర్లు తెప్పిస్తారని ఆ నీటిని తాగాలని ప్రజలకు సూచించారు. కొన్ని పత్రికలు అవాస్తవాలు రాస్తున్నాయని, విషయం తెలుసుకుని రాయాలని సూచించారు. పర్యటించిన గ్రామాల్లో కేసులన్నీ జీరో స్థాయికి చేరే వరకు అధికారులు కృషిచేయాలని ఆదేశించారు. గ్రామంలో పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు శానిటైజేషన్ చేస్తూ ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రపరచి తాగు నీటిని ప్రజలకు అందించాలని ఆదేశించారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

***త్వరలో హెల్త్‌కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు: రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్, సవితమ్మ***



పుట్టపర్తి (చైతన్యరథం): జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్, చేనేత జౌళి, బీసీ సంక్షేమ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. సోమవారం సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని సాయి ఆరామం ఫంక్షన్ హాలులో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమావేశం జరిగింది. జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రులు కార్యక్రమాలను ప్రారంభించారు. వారితో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎంపీ పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే రాజు పాల్గొన్నా రు. ముందుగా సత్యకుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా ప్రజల పక్షాన పోరాడాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు త్వరలో అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులకు సంబంధించి సమాచార శాఖ మంత్రి, డైరెక్టర్, ఆరోగ్యశ్రీ ఉన్నతాధికారులతో సమీక్షించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 12,000 మంది జర్నలిస్టులు ఉన్నారని, హెల్త్ కార్డులు పంపిణీకి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు. పత్రికా రంగం జవాబుదారీతనంతో ఉండాలని, ప్రతికూల వార్తలు రాసేటప్పుడు నిజా నిజాలు తెలుసుకుని రాయాలని సూచించారు.

**మెడికల్ కాలేజీలపై జగన్‌రెడ్డికి చిత్తశుద్ధి లేదు**

నాలుగేళ్లలో 25 శాతం పనులు కూడా చేయకపోగా 16 శాతం బిల్లులు మాత్రమే చెల్లించిన జగన్‌రెడ్డికి మెడికల్ కాలేజీల నిర్మాణంలో ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవు తుందని పేర్కొన్నారు. ఏపీలో 17 మెడికల్ కళాశాలల నిర్మాణం చేస్తానని ఆర్భాటం చేసి వాటిపై నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించారు. ఫేస్ 2 కింద ఐదు మెడికల్ కాలేజీలైన మదనపల్లి, ఆదోని, మార్కాపురం, పులివెందుల, పాడేరులో వైద్య కళాశాలలు ప్రారంభించి ఒక్కొక్క కళాశాలలో 150 సీట్లు చొప్పున 750 సీట్లు సాధించేందుకు వైద్యశాఖ కసరత్తు చేసింది. జాతీయ వైద్య కమిషన్ బృందం గత జూన్ 24న మెడికల్ కళాశాలల పనులు తనిఖీ చేసి అసంతృప్తి వ్యక్తం చేసింది. మెడికల్ కళాశాల పనులు పెండింగ్ ఉండటంపై అభ్యంతరం వ్యక్తం చేసిందని తెలిపారు. అందువల్లే అడ్మిషన్లు నిలిపివేసిందని వివరించారు. ఈ క్రమం లో పాడేరు మెడికల్ కళాశాలకు లెటర్ ఆఫ్ పర్మిషన్ మంజూరు చేసింది. అంతేకాకుండా గత ప్రభుత్వం నిధులకు గండి కొట్టిందని తెలిపారు. బోధన సిబ్బంది నియామకాలు కూడా చేపట్టలేదు.. పులివెందులలోని మెడికల్ కళాశాలలో సిబ్బంది కొరత ఉందని తెలిపారు. మంత్రి సత్యకుమార్ జన్మదినం సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

**అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు**

మంత్రి సవితమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి వ్యక్తికి అందేలా జర్నలిస్టులు ప్రచారం చేయాలని కోరారు. ఏవైనా లోపాలు ఉంటే వాటిని కూడా ప్రభుత్వానికి తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. గత ప్రభుత్వంలో పలు ప్రాంతాల్లో జర్నలిస్టులపై జరిగిన దాడులు బాధాకరమన్నారు. ఈ ప్రభుత్వంలో జర్నలిస్టులకు అన్ని విధాలా రక్షణ కల్పించే బాధ్యత తీసుకుంటామని తెలిపా రు. జర్నలిస్టుల వెల్ఫేర్ ఫండ్ కోసం రూ.1,00,116 స్వయంగా ప్రకటించారు. అదే విధంగా నెల క్రితం టీవీ5 కెమెరామెన్ చంద్రశేఖర్ గుండెపోటుతో చనిపోగా ఆ కుటుంబానికి రూ.లక్ష అందజేయనున్నట్టు తెలిపారు. తన గెలుపులో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించేందుకు తమవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు

చైతన్యరథం

# కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం

**◆పామోలిన్ రైతు సదస్సులో పాల్గొన్న ఏలూరు ఎంపీ, చింతలపూడి ఎమ్మెల్యే**



ఏలూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వమని 100 రోజుల ప్రభుత్వ పాలనలో ప్రజలకు మేలు చేయడానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతుందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్‌లు తెలిపారు. పామోలిన్ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. చింతలపూడి నియోజకవర్గంలో మొదటి సమావేశం అల్లిపల్లిలోని పామోలిన్ రైతులతో ఎంపీ మహేష్ కుమార్ సోమవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ... పామోలిన్ రైతుల పక్షాన ప్రత్యేక చొరవ చూపిస్తున్నామని, మెట్ట ప్రాంత పామోలిన్ రైతుల కల నెరవేర్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నప్పటికి ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు మేలు చేస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ, ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రైతులకు మరింత లబ్ధి చేకూరుస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం, వాణిజ్య పన్నుల శాఖల అధికారులను సంప్రదించి... ముడి చమురు (క్రూడాయిల్)పై ఉన్న ట్యాక్స్‌ను 5.5 శాతం నుండి 27.5 శాతం వరకు పెంచేందుకు కృషి చేశామని ఫలితంగా ఒక టన్ను పామాయిల్ కు రూ.1500 అదనపు లాభం చేకూరుతుందన్నారు. ప్రత్యేకంగా వర్జీనియా పొగాకు ధరలు పెంచడం, వందేభారత్ రైలు ఏలూరులో స్టాప్ కోసం ఆర్డర్ కాపీ ని తెచ్చి ఇంప్లిమెంట్ చేశామన్నారు.



నెల్లూరుకు చెందిన గంటా రమణయ్య నాయుడు, గంటా రమేష్ వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబుకు రూ.కోటి విరాళంగా ఇచ్చారు. హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసంలో సోమవారం చెక్కు అందజేశారు.

# పల్నాటి గడ్డపై తిరుగులేని ప్రజానాయకుడు కోడెల

**◆నివాళులర్పించిన టీడీపీ నాయకులు మక్కెన మల్లికార్జునరావు తదితరులు**



వినుకొండ (చైతన్యరథం): పల్నాటి గడ్డపై తిరుగులేని ప్రజానాయకుడిగా కోడెల చిరస్థాయిగా నిలిచిపోతారని నియజోకవర్గ మాజీ టీడీపీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు వ్యాఖ్యానించారు. సోమవారం వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు పట్టణంలో ఎమ్మెల్యే కార్యాలయంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ ఆయుబ్ ఖాన్ ఆధ్వర్యంలో కోడెల శివప్రసాద్ ఐదో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు, టీడీపీ నాయకులు పాల్గొని వారికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మక్కెన మల్లికార్జున మాట్లాడుతూ.... కోడెల శివప్రసాద్ రాష్ట్రం, దేశం గర్వించదగ్గ నాయకుడని వారు అన్ని శాఖల్లో పని చేశారని చివరగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నవ్యాంధ్ర తొలి స్పీకర్‌గా చేసిన ఘనత వారికే దక్కుతుందన్నారు. కోడెల హయాంలో ఆంధ్రప్రదేశ్ ఎంతగానో అభివృద్ధి చెందిందని అలాగే భవిష్యత్తులో వారిని ఆదర్శంగా తీసుకొని మన నియోజకవర్గంలో కూడా జీ.వీ ఆంజనేయులు, ఎంపీ వినుకొండని అభివృద్ధి పథంలో నడుపుతారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాష్ట్ర టీడీపీ కార్యదర్శి షమీంఖాన్, పెమ్మసాని నాగేశ్వరరావు, జరపాల గోవింద నాయక్, రొడ్డ వీరాంజనేయరెడ్డి, కర్నాటి వెంకటరెడ్డి, పత్తి పూర్ణచంద్రరావు, పెసల వెంకటనారాయణ, వజ్రాల కృష్ణారెడ్డి, సోమేపల్లి శ్రీనివాసరావు, సౌదాగర్ జానీ భాష, భత్తుల గోవిందరాజులు,ఆళ్ల మన్నయ్య, గట్టుపల్లి శ్రీనివాసరావు, బారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, చికెన్‌బాబు దస్తగిరి, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పంపిణి చేసిన ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి

ఎమ్మిగనూరు (చైతన్యరథం): నందవరం మండలంలోని గురజాల గ్రామానికి చెందిన మంగలి నరేష్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రి నందు చికిత్స పొందుతున్నాడు. ఇటీవల ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా సోమవారం అందుకు సంబంధించిన 2 లక్షల రూపాయాల నగదు చెక్కును నియోజకవర్గ ఎమ్మెల్యే లబ్దిదారుని కుటుంబానికి అందజేశారు. వైద్యానికి అధిక మొత్తంలో ఖర్చు చేయాల్సి రావడంతో ఆర్థిక పరిస్థితి సహకరించక ఇటీవల వారి ఇబ్బందులను ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే బివి సిఫార్సు చేశారు. తమ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి సాయం చేసిన ముఖ్యమంత్రికి, నియోజకవర్గ ఎమ్మెల్యేకు బాధిత కుటుంబం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.



# మొహమ్మద్ ప్రవక్త మార్గం ఆచరణీయం

**◆మీలాద్ ఉన్ నబీ సందర్భంగా శాంతి ర్యాలీనీ ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

గుంటూరు (చైతన్యరథం): అల్లాకు ఇష్టమైన చివరి ప్రవక్త ముహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఈ శాంతి ర్యాలీలో పాల్గొనటం నా అదృష్టంగా భావిస్తున్నానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మధవి తెలిపారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం మొహిద్దిన్ పాలెంలోని దర్గా వద్ద నుండి ప్రారంభమయిన శాంతి ర్యాలిని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రారంభించారు. అనంతరం ఆర్టీసీ కాలనీ నందు గల కడప దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... మానవాళిని శాంతి మార్గంలో నడిపించటానికి ఎనలేని కృషి చేసి, మానవుడు జీవితం ఎలా గడపాలో నేర్పిన మహోన్నతుడు ముహమ్మద్ ప్రవక్త అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహమ్మద్ ప్రవక్త యొక్క జన్మదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహిస్తారని, జననం ప్రపంచ శాంతికి ప్రతిక అని, మహమ్మద్ ప్రవక్త మక్కాలో పుట్టినప్పుడు అక్కడ మహిళలను హీనంగా చూసేవారని, ప్రపంచంలో మహిళలకు ప్రత్యేక స్థానాన్ని కల్పించి వారి అభ్యున్నతికి ఆయన నిల్చొడని, తల్లి యొక్క పాదముల కింద స్వర్గం ఉన్నదని ప్రజలకు ఉపదేశించి వారినీ సన్మార్గంలో నడిపాడని తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు నగర ప్రజలకు,ముస్లిం సోదర,సోదరీమణులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఈద్ మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలిపారు. నల్ల చెరువు మెయిన్ రోడ్డు ముస్లిం మదరసా నందు వ్యాపార సముదాయాలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రారంభించారు.

# అత్యంత సుందరంగా మంగంపేట ఆర్ఆర్-5 లేఅవుట్

**- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**- ముంపు బాధితులకు ఇంటి పట్టాలు పంపిణీ**



రైల్వేకోడూరు (చైతన్యరథం): మంగంపేట ముంపు బాధితులకు కేటాయించిన ఆర్ఆర్-5 లేఅవుట్ అత్యంత సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామ పంచాయతీ కాపుపల్లి, అరుంధతీవాడ, గిరిజన ముంపు బాధితులకు కేటాయించిన ఆర్ఆర్-5, లేఅవుట్‌లో రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌తో కలిసి లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండిపల్లి మాట్లాడుతూ మంగపేట ముంపు బాధితులకు ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారాలు అందించి ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ లేఅవుట్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజ్, స్కూల్ బిల్డింగ్, విద్యుత్, ఆట ప్రాంగణం, బరియల్ గ్రౌండ్, పార్క్ తదితర మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. కాలనీలో విశాలమైన రోడ్లు ఉన్నాయని, రోడ్డు కిరువైపులా గ్రీనరీ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ లేఅవుట్ నిర్మాణానికి సంబంధించి ఎటువంటి సమస్యలున్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం మంత్రి, జిల్లా కలెక్టర్ చేతులమీదుగా లబ్ధిదా రులకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, రైల్వేకోడూరు టీడీపీ ఇన్‌చార్జ్ రూపానంద్, రాజంపేట సబ్‌కలెక్టర్ నదియాదేవి, తహసీల్దారు పేరు మున్ని, ఏపీఎస్‌పీడీసీఎల్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



విజయవాడ వరదల్లో సర్వం కోల్పోయిన బాధితులకు టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అండగా నిలుస్తున్నారు. గత 15 రోజులుగా ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఆమె.. సహాయక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధితులకు భోజనం, పాలు, పండ్లు, నిత్యావసరాలు, కూరగాయలు అందజేస్తున్నారు. అందులో భాగంగా సోమవారం విజయవాడ 40 డివిజన్ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా విజయవాడ మాజీ కార్పొరేటర్ సుబ్బారెడ్డి సహకారంతో వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

# కోడెల శివప్రసాద్ జీవితం ఎందరికో ఆదర్శప్రాయం

## ◆టీడీపీ నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

మైలవరం (చైతన్యరథం): నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో డాక్టర్‌గా, హోమ్, పంచాయతీరాజ్, ఇరిగేషన్, వైద్య, పౌరసరఫరాల మంత్రిగా, నవ్యాంధ్రకు తొలి స్పీకర్‌గా పదవులుకే కోడెల శివప్రసాద్ వన్నెతెచ్చారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కొనియాడారు. సోమవారం గొల్లపూడి కార్యాలయంలో ఆయన వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక నేతలతో కలిసి కోడెల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... నలభై సంవత్సరాల తెలుగుదేశంపార్టీ రాజకీయ ప్రస్థానంలో నందమూరి తారకరామారావు పిలుపు మేరకు రాజకీయాల్లోకి వచ్చి ఫ్యాక్షన్ కక్షలతో ఉన్న పల్నాడులో కోడెల శివప్రసాద్‌రావు అభివృద్ధికి బాటలు వేశారన్నారు. పల్నాడు ప్రాంతంలో అతి తక్కువ ఖర్చుతో రూపాయి తీసుకోని పేదవాళ్లకు వైద్యం అందించి రూపాయి డాక్టర్‌గా అందరి హృదయాల్లో పేరు



తెచ్చుకున్నారన్నారు. కోడెల శివ ప్రసాద్‌రావు... 1983, 85, 89, 94 మరియు 2014 నరసరావుపేట నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహించి ఐదుసార్లు శాసనసభ్యులుగా గెలుపొంది ఎన్టీ రామారావు క్యాబినెట్‌లో హోం మంత్రిగా, చంద్రబాబునాయుడి క్యాబినెట్లో పని చేశారని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా, సివిల్ సప్లై శాఖ మంత్రిగా, ఇరిగేషన్ శాఖ మంత్రిగా కీలకమైన పదవుల్లో పని చేశారని గుర్తు చేశారు. నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌కు స్పీకర్‌గా ఆయన పాత్ర మరువలేనిదని, 37 సంవత్సరాలు నిబద్ధతతో నిజాయితీగా రాజకీయాలు చేశారన్నారు. కావాలనే దురుద్దేశపూర్వకంగా అధికారపార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పుడు కేసులు పెట్టి... తప్పుడు ఆరోపణలు చేసి ఆయనను మానసికంగా ఇబ్బంది పెట్టి మన మధ్య లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో ఏ మూలన కార్యకర్తకు సమస్య వచ్చినా ఆయన ముందుండి పరిష్కరించేవారన్నారు. ఏదైతే ఎన్టీ రామారావు ఆశయాన్ని, చంద్రబాబు నాయకత్వంలో బసవతారకం ఆస్పత్రిని కట్టించి దేశ, విదేశాల నుంచి డాక్టర్లను తీసుకువచ్చి పేదవాడికి వైద్యం అందించేలా కృషి చేశారన్నారు. కోటప్పకొండ అనగానే కోడెల శివప్రసాద్ గుర్తుకు వస్తారన్నారు. నియోజకవర్గంలో స్మశాన వాటికలను పెద్దఎత్తున అభివృద్ధి పరిచారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మహిళా పార్లమెంట్ పవిత్ర సంఘంలో ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున విజయవంతం చేసే దిశగా కృషి చేశారన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లను పెద్ద ఎత్తున నిర్మించే క్రమంలో ఆయన పాత్ర కీలకమని దేవినేని ఉమామహేశ్వరరావు గుర్తు చేశారు.

# లంక గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

## ◆గ్రామాలు పూర్వస్థితికి వచ్చేవరకు మీతోనే ఉంటా : వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): లంక గ్రామాల ప్రజలకి కావలసిన మౌలిక సదుపాయాలను ఏర్పాటుచేసి లంక గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల సకుమార్ రాజా అన్నారు. తోట్ల వల్లూరు మండలం కనిగిరి లంక మరియు ములకలపల్లి లంక గ్రామాలలో తన సొంత నిధులు మరియు దాతల సహకారంతో 10 లక్షలు ఖరీదు చేసే 2000 కిట్లను పంపిణీకి శ్రీకారం చుట్టి, కనిగిరి లంక ములకలపల్లి లంకలో 260 కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సభలో కృష్ణా నది వరద సమయంలో బోల్తా పడిన పడవ నుంచి సురక్షితంగా ప్రయాణికులను కాపాడిన మైల రాంబాబు, గోపరాజులను వర్ల కుమార్ రాజా అభినందించారు. వారికి శాలువా కప్పి ఒక్కొకరికి రూ.2,500 చొప్పున రివార్డ్ అందించారు. ఇప్పటివరకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల సహకారంతో వరద బాధితులకు భోజన ఏర్పాట్లు, పశువులకు గడ్డి దాన ఏర్పాటు చేశామని, రాబోవు రోజులో నష్టపోయిన ఇళ్లకు, పొలాలకు పంట నష్టపరిహారం పూర్తిస్థాయిలో ఇప్పిస్తామన్నారు. ఈ సందర్భంగా లంక గ్రామ ప్రజలు విద్యుత్ టవర్లు, రోడ్లు, పాస్ పుస్తకాలు కావాలని చెప్పగా, కచ్చితంగా అధికారులతో మాట్లాడి టవర్ల, పాస్ పుస్తకాలు, రోడ్లు నిర్మాణానికి సహకరిస్తానని కుమార్ రాజా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం, తోట్లవల్లూరు మండల రెవెన్యూ అధికారి కుసుమ కుమారి, బజరంగి ఐలూరు గ్రామ సర్పంచ్ పిరాటి సుజాత, తెలుగుదేశం నాయకులు నక్కలపూడి మురళి, లుక్క రేణుకారావు, ఉప్పులూరి గోపాల కృష్ణ, లోయ శివరామకృష్ణ, బూరగడ్డ వీరబాబు, అలపాటి శ్రీనివాస్, వల్లూరు రాంబాబు, దేవరపల్లి అనిల్, నీలాపు సురేంద్ర, జనసేన నాయకులు బర్మా అశోక్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# విశాఖ-దుర్గ్ వందేభారత్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి కింజరాపు

విశాఖపట్నం, చైతన్యరథం: విశాఖ-రాయపూర్ (దుర్గ్) వందేభారత్ రైలును సోమవారం విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. ఈనెల 20 నుంచి రెగ్యులర్ సర్వీస్‌గా విశాఖ - రాయ్‌పూర్ వందే భారత్ రైలు తిరగనున్నది. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, ఇది విశాఖపట్నం మీదుగా నడిచే నాల్గో వందే భారత్ రైలు అని అన్నారు. రైల్వే ద్వారా దేశంలో అభివృద్ధి శరవేగంగా జరిగిందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విశాఖలో మూడు వందే భరత్ రైళ్లను ప్రారంభించినట్లు తెలిపారు. దేశంలో పూర్తి సామర్థ్యంతో నడుస్తున్న రైల్ విశాఖ- సికింద్రాబాద్ వందే భారత్ అని అన్నారు. ఇక విశాఖ-రాయపూర్ వందేభారత్ మూడు రాష్ట్రాల నుంచి నడుస్తుందని వివరించారు. పార్వతీపురంలో స్టాప్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అతి త్వరలో విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్‌కు భూమిపూజ చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# మానవ సమాజాన్ని నెలకొల్పేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త

## ◆శాసనసభ్యులు వనమాడి కొండబాబు

కాకినాడ (చైతన్యరథం): ప్రపంచంలో శాంతిపూర్వక మానవ సమాజాన్ని నెలకొల్పేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా కాకినాడ నగరంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీలో వనమాడి కొండబాబు పాల్గొని ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ముందుగా మత గురువు ఇమామ్ కు సాలువ వేసి సత్కరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ... మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం జరుగుతుందని, మహమ్మద్ ప్రవక్త బోధనలతో ప్రతి ఒక్కరూ సాటివారి పట్ల ప్రేమ, దయ, సౌభ్రాతృత్వ భావనలతో ఉన్నప్పుడే ప్రవక్త కోరుకున్న శాంతియుత సమాజం నెలకొంటుందని ఆ దిశగా ప్రతి ఒక్కరూ పయనించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మైనారిటీ నాయకులు ఎస్.కే రహీమ్, ఎమ్‌డీ. అస్సర్, ఎమ్.డీ ఖాన్, ఎమ్.ఏ తాజుద్దీన్, అశ్రీఫ్ అలీ, ఎమ్.ఏ సయిద్, సయ్యిద్ అలీ, ఎమ్.డీ కస్మూర్, అన్వర్, జారుల్లా ఖాన్, కరీముల్లా, జమీల్, బషీర్, ఖాదర్ వలీ ఖాన్, ఇమామ్ సాహెబ్, ఫైసల్, మహమ్మద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీది అభివృద్ధి బాట... వైసీపీది జైలు బాట

## ◆టీడీపీ కార్యకర్తలపై దాడిని తీవ్రంగా ఖండించిన గొట్టిపాటి లక్ష్మి

## ◆వైసీపీ మూకలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

దర్శి (చైతన్యరథం): టీడీపీది అభివృద్ధి బాట అయితే... వైసీపీది జైలు బాట అని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి వ్యాఖ్యానించారు. టీడీపీ కార్యకర్తలపై వైసీపీ కార్యకర్తల దాడిని ఆమె తీవ్రంగా ఖండించారు. దాడుల ఘటనపై విచారణ జరిపి దోషుల్ని శిక్షించాలని కోరుతూ సోమవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి వంద రోజుల పాలనలో ప్రజల కోసం, ప్రజాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారని, గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని అధోగతి పాలుజేశారని మండిపడ్డారు. ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన జగన్ నిరంతరం ప్రజలపై ఏదోక విధంగా కక్ష తీర్చుకోవాలనే ఉద్దేశంతోనే విజయవాడ ప్రకాశం బ్యారేజీని విధ్వంసం చేసేందుకు కుట్రకు పాల్పడ్డారని మండిపడ్డారు. అదే బాటలో పయనిస్తున్న నియోజకవర్గ వైసీపీ నేత బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతమైన దర్శిలో అలజడులు సృష్టించి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇటీవల కాలంలో దర్శి మండలం కొత్త రెడ్డిపాలెం, బొట్లపాలెం, కురిచేడు మండలం దేకనకొండ వంటి ప్రాంతాల్లో వైసీపీ కార్యకర్తలు టీడీపీ కార్యకర్తలపై దాడి చేయడం దుర్మార్గమని, ఈ దాడుల వెనుక వైసీపీ నాయకుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సహకారం ఉందన్నారు. దర్శి ప్రాంతంలో ఇలాంటి దాడులు ఎప్పుడూ చూడలేదని, మొన్నటి ఎన్నికల్లో శివప్రసాద్‌రెడ్డి చేసిన దౌర్జన్యాలు, దాడుల గురించి అందరికి తెలుసునన్నారు. తాము స్వల్ప ఓట్ల మెజారిటీతో ఎందుకు ఓడిపోయామో ప్రజలు కూడా గ్రహించారని, మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం అయితే చూస్తూ ఊరుకునేది లేదంటూ లక్ష్మి హెచ్చరించారు. విభేదాలు పక్కకు పెట్టి నియోజకవర్గ అభివృద్ధికి వైసీపీ నాయకులు సహకరించాలని ఆమె హితవు పలికారు.



చైతన్యరథం

# కష్టకాలంలో పార్టీ వెన్నంటే ఉన్న వ్యక్తులు 'పిల్లి' దంపతులు

◆ కూటమి ఐక్యతను దెబ్బతీసేందుకు కొన్ని శక్తులు పనిచేస్తున్నాయి.. మంత్రి సుభాష్

◆ ఎమ్మెల్యే 'పంతం'తో ఎటువంటి విభేదాలు లేవు.. 'పిల్లి' స్పష్టీకరణ



కాకినాడ (చైతన్యరథం): పార్టీ కష్ట కాలంలో కూడా ఎన్నో ఒడిదుడుకులు తట్టుకుని నిత్యం ప్రజల్లో ఉంటూ తెలుగుదేశం పార్టీ వెన్నంటే "పిల్లి" దంపతులు ఉన్నారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక,ఫ్యాక్టరీలు, బాయిలర్స్,వైద్య బీమా సర్వీసెస్ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కాకినాడ రూరల్ వలసపాకలలోని నియోజక కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి నివాసంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యి పిల్లి దంపతుల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి మంత్రి సుభాష్ ను శాలువతో సత్కరించారు. అనంతరం సుమారు రెండు గంటల పాటు గ్రామాల వారీగా నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యి నియోజక వర్గంలోని సమస్యలను తెలుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ పాత్రికేయులతో మాట్లాడుతూ... ప్రతి కుటుంబంలో గొడవలు ఉన్నట్టే నియోజవర్గంలో కూడా చిన్నచిన్న సమస్యలు ఉంటాయని అవి తమ దృష్టికి వచ్చాయని, ఆయా సమస్యలను వెనువెంటనే పరిష్కారం చేసే దిశగా పిల్లి దంపతులను కలవడం జరిగిందన్నారు. తెలుగుదేశం, జనసేన ఐక్యతను విడదీసే విధంగా కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని, అందరు ఒకే పడవలో కలిసి ప్రయాణం చేసే విధంగా కృషి చేస్తున్నామని త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ... కూటమి ఐక్యతను దెబ్బతిసే విధంగా కొంత మంది ప్రత్యర్థులు ఇబ్బందికర పరిస్థితులు సృష్టిస్తున్నారని, తమకు గాని స్థానిక ఎమ్మెల్యే పంతం నానాజీ కి గాని ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు లేవన్నారు. తమ ఆహ్వానం మేరకు మంత్రి సుభాష్ తమ నివాసానికి రావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు, డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంతో ఐక్యత తో పరిపాలన చేస్తున్నారో అదేవిధంగా కాకినాడ రూరల్ నియోజక వర్గంలో కలిసి పనిచేసే విధంగా వారు భవిష్యత్ లో నిర్ణయం తీసుకుంటారని దానిని తాము తూచ తప్పకుండ పాటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మన్నవ మోహనకృష్ణ జన్మదిన వేడుకలు

◆ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వాడవాడలా పలు సేవా కార్యక్రమాలు



గుంటూరు (చైతన్యరథం): టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ జన్మదిన వేడుకలు గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వాడవాడలా ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. అన్ని డివిజన్‌లలో పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి పెద్దఎత్తున సేవ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ కృషి గురించి టీడీపీ నాయకులు మాట్లాడుతూ... ప్రజలకు ఆయన చేసిన సేవలు అభినందించదగ్గ విషయమన్నారు. టీడీపీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీకి తన వంతుగా అండగా వున్న వ్యక్తి మోహన కృష్ణ అని కొనియాడారు. పార్టీ కోసం ఎంత కృషి చేసారో మా అందరికి తెలుసునని, అలాంటి నాయకుడికి భవిష్యత్తులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సముచితస్థానం కల్పించాలన్నారు. 36వ డివిజన్లో సీనియర్ టీడీపీ నాయకులు నూలుపూరి శ్రీనివాసరావు అధ్వర్యంలో కేక్ కట్ చేసి, పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే 39వ డివిజన్ లో డివిజన్ తెలుగు యువత అధ్యక్షుడు షేక్ బాజీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 35వ డివిజన్‌లో టీడీపీ యువ నాయకులు షేక్ ఫారుఖ్ అధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపించారు. టీడీపీ మైనారిటీ నాయకులు మస్తాన్ వలి అధ్వర్యంలో 21వ డివిజన్ లోని మదర్సాలో అన్నదాన కార్యక్రమం, 22 వ డివిజన్ సీనియర్ నాయకుడు నైజాం బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేదవారికి దుప్పట్లు పంపిణీ చేశారు. పేదలకు మంచి చేయాలనే ఉద్దేశంతో తాను సంపాదించిన దాంట్లో సగానికి పైగా మోహనకృష్ణ ఖర్చు చేస్తున్నారని, సమాజానికి మేలు చేసే నాయకుడిగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న మోహనకృష్ణ.. మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను ఆధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారణజన్ముడు మహ్మద్ ప్రవక్త

◆ ఎమ్.ఎస్.బేగ్

విజయవాడ (చైతన్యరథం): ప్రపంచంలో శాంతిపూర్వక సమాజాన్ని నెలకొల్పేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన కారణజన్ముడు మహ్మద్ ప్రవక్త అని ఎమ్.ఎస్.బేగ్ వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరు సాటివారి పట్ల ప్రేమ, దయ, సౌభ్రాతృత్వ భావనలతో ఉన్నప్పుడే ప్రవక్త కోరుకున్న శాంతియుత సమాజం, ఆ దిశగా మనందరం కృషి చేయాలని, శాంతి, సోదరభావం, కరుణ, ధర్మబద్ధ జీవనాన్ని ప్రవక్త బోధించారు అని అన్నారు. మిలాద్-ఉన్-నబీ సంధర్భంగా పంజా సెంటర్ నుండి కాలేశ్వరం మార్కెట్ జామియా మస్జీద్ వరకు జులూస్‌లో పాల్గొన్నారు.



# జగన్‌రెడ్డిని దళిత - గిరిజన సమాజం క్షమించదు

◆ పౌర హక్కుల దినోత్సవం నిలిపివేసి జగన్‌రెడ్డి రాజ్యాంగ స్పూర్తిని దెబ్బ తీశారు

◆ అందుకే ఆయన్ను 2024 ఎన్నికల్లో దళిత గిరిజనులు ఇంటికి సాగనంపారు

◆ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి నరహరి వరప్రసాద్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో గత దుర్మార్గ వైసీపీ ప్రభుత్వం పౌర హక్కుల దినోత్సవం నిలిపివేసి ఎస్సీ, ఎస్టీల హక్కులను హరించిందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహర ప్రసాద్ తీవ్రంగా ఆగ్రహించారు. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవాన్ని కూటమి ప్రభుత్వంలో సైతం ఆ సాంప్రదాయాన్ని కొనసాగించాలని, ఎస్సీ ఎస్టీల హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి నెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం దళితగిరిజన వాడలలో, ప్రాంతాలలో నిర్వహించాలని కోరారు. దళితులు, గిరిజనులు వారి హక్కులు తెలుసుకునేలా ఉన్నతమైన ఇలాంటి కార్యక్రమాలు ముందుకు తీసుకుపోవాలని అన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా దళిత గిరిజనులు అవగాహన పొంది వారివారి హక్కులను సాధించుకొనడంలో ప్రభుత్వం వారికి కేటాయించిన నిధులను సంక్షేమ పథకాల ద్వారా ఇంకా అనేక ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొంది అభివృద్ధి పథంలో నడుచుకోవడంలో స్ఫూర్తిని పొందుతారన్నారు. అప్పటి తెలుగుదేశంపార్టీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దళిత గిరిజనులపై ఉన్నటువంటి మమకారంతో వారిని అభివృద్ధి పథంలో నడిపించాలన్న ఆశయంతో రాష్ట్ర బడ్జెట్లో భాగంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను అధిక మొత్తంలో కేటాయించి ఆ నిధులు దళిత గిరిజన కాలనీలలో, గ్రామాలలో, ప్రాంతాలలో మెరుగైన మౌలిక వసతుల కల్పన, రోడ్లు, రక్షిత మంచినీటి వసతులు తదితర ఇతర అభివృద్ధి కార్యక్రమాలకి కేటాయించి దళిత గిరిజన పక్షపాత ప్రభుత్వముగా పేరుగాంచారు. దళిత గిరిజన కుటుంబాలు దారిద్ర్యరేఖకు ఎగువకు చేర్చాలన్న దృఢ సంకల్పంతో అనేక సంక్షేమ పథకాలను రూపొందించారు. దళిత, గిరిజనులు భూమి యజమానులుగా రాణించడానికి సబ్సిడీ లను అందిస్తూ భూమి కొనుగోలు పథకం ప్రవేశపెట్టారు. ఆడపిల్లల తండ్రులు పెళ్లిళ్ల సమయంలో అప్పుల పాలు కాకూడదని కళ్యాణ లక్ష్మి పథకం ప్రవేశపెట్టి పెళ్లికూతురుల తండ్రుల కు అండగా నిలబడ్డారు. దళిత గిరిజన యువత స్వయం ఉపాధిని పొందుతూ సమాజంలో ఆత్మవిశ్వాసంతో జీవించడానికి ఆయా కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలను మంజూరు చేసేవారు. ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దళిత గిరిజన ఆపద్బాంధవుడుగా చంద్రబాబు నాయుడు వ్యవహరించారు. దురదృష్టవశాత్తు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి శని దాపురించినట్లు 2019లో జరిగిన ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వచ్చి రాగానే జగన్‌రెడ్డి రాష్ట్రంలో దళిత గిరిజనులపై ఆయన అక్కసు ప్రదర్శించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు నిలిపివేసి ఎస్సీ, ఎస్టీలకు తీరని అన్యాయం చేశారు. చంద్రబాబు నాయుడు దయతో రూపొందించిన అనేక సంక్షేమ పథకాలను రద్దుచేసి దళిత గిరిజనుల నోట్లో మట్టి కొట్టారన్నారు. ప్రతి నెల 31వ తేదీన ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పౌర హక్కుల దినోత్సవం నిలిపివేశారు. దీనికి కారణం దళిత గిరిజనులు పౌర హక్కుల దినోత్సవం రోజున వారి వారి హక్కులు సాధించుకోవడంలో వారి నిధులు కోల్పోవడంలో ఎక్కడ అవగాహన పొంది తిరుగుబాటుబావుట ఎగరవేస్తారేమో నన్న భయంతో పౌర హక్కుల దినోత్సవాన్ని నిలిపివేసి అమాయక దళిత గిరిజనులను మోసం చేశాడు. దీనికి భారీ మూల్యం 2024 ఎన్నికలలో రాష్ట్రంలో ఉన్న దళిత గిరిజనులు చెల్లించారని కేవలం 11 సీట్లకు పరిమితం చేసి దళిత గిరిజనులకు అన్యాయం చేసిన జగన్ రెడ్డిని ఇంటికి సాగనంపారని నరహరి వరప్రసాద్ తెలిపారు.